ఆంధ్రా సేల్స్ ఏజెన్సీ-2
ఏలూరు రోడ్డు వాలు, కేవలగునవి... అలనుభవంతో ఇవ్వబడును.
ప్రదించండి!
ఫోన్: 4241 2002

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118
FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO
సంపుటం 50 : సంచిక 256
-1963 ★ THE ANDHRA PATRIKA - MADRAS
6 పుటలు 7 నయాపైసలు

కె. పోతగాని అండ్ సన్స్
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

మనౌకాదళంరాకపై రాజ్యసభలో ప్రోగ్రెస్ కమ్యూనిస్టు మర్షణ

రానివ్వకూడదని భూపేష్ గుప్తా

కమ్యూనిస్టు చైనా భారత్‌పై తిరిగి దాడి చేయదని హామీ ఇస్తారా అని సుధీర్ ఘోష్

న్యూఢిల్లీ, డిసెంబర్ 19:

హిందూమహాసముద్రంలో అమెరికా సప్తమ నౌకాదళం సంచారంవిషయమై శ్రీ భూపేష్‌గుప్త నేడు రాజ్యసభలో ప్రస్తావించినప్పుడు కాంగ్రెస్ సభ్యులు ఒకరు ఆయన్ను "భారత్‌పై చైనా ఇంకోదండయాత్ర చెయ్యకుండా తమరు ఆపగలరా?" అని నిగ్గదీసి అడిగారు. శ్రీ ఏ. డి. మణి "మాలో చాలామందిమి ఆ నౌకాదళం సంచారాన్ని ఆమోదిస్తున్నాము" అన్నారు.

'దురాక్రమణతత్వంగల అమెరికా సప్తమ నౌకాదళాన్ని హిందూమహాసముద్రప్రాంతంలోకి ప్రవేశించనీయ్యరాదు' అని ప్రధానమంత్రి పోషించిన పాత్రను ఇప్పుడు రాజ్యసభలో నేడు శ్రీ భూపేష్ గుప్త కోరారు.

ఆదేశం కార్యకలాపాలు హిందూమహాసముద్రంలోకి విస్తరించటం భారతదేశంయొక్కా ఇతర ఆఫ్రికాఆసియాదేశాలయొక్కా స్వేచ్ఛా భద్రతలకు 'ముప్పు' అని శ్రీ గుప్త అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సుధీర్‌ఘోష్ అడ్డం తగులుతూ, 'తమ మిత్రులైన చైనావారు ఈ దేశంపై మళ్లీ దాడిచేయరని శ్రీ గుప్తా హామీ ఇవ్వగలరా?' అని ప్రశ్నించారు.

కాంగ్రెస్‌వారూ, ఇతర ప్రతికూలవర్గాల వారూ 'వినండి, వినండి' అని కేరలు వేస్తూండగా, శ్రీ గుప్త, 'నే నక్కడ మనదేశం తరఫున మాట్లాడుతున్నాను. మనదేశాన్ని ఎట్లా రక్షించుకోవాలో మనకు తెలుసు' అన్నారు.

అంతట స్వతంత్ర సభ్యుడు శ్రీ ఏ.డి. మణి లేచి, తాము శ్రీ గుప్త మాటలతో ఏకీభవించటంలేదనీ, తాము కొందరు ఆనౌకాదళం రావటం మంచిదని ఎంచుతున్నామనీ అన్నారు. ఇది విని చాలామంది హర్షధ్వానాలు చేశారు.

శ్రీగుప్త ఇంకా ఇట్లా అన్నారు: హిందూమహాసముద్రంలో అమెరికా సప్తమ నౌకాదళం పిడవకుండా వుండే ఏర్పాటు ఏదో జరుగుతున్నట్లు నేటి పత్రికలలో వార్తలు వచ్చాయి. అది చాలా 'అలజడి' కలిగిస్తోంది. భారతప్రభుత్వం తన వైఖరి ఏమిటో విస్పష్టంచేయాలి. పూర్వం ప్రభుత్వం అటువంటిది మనికాదని అనందిగ్గంగా తెలిపివుంది. ఈ పరిణామం ఆఫ్రో ఆసియాదేశాలలో 'అలజడి' కలిగించింది. ఆఖరికి పాకిస్తాన్‌కూడా ఆక్షేపిస్తోంది. మన వినందవిధానం రీత్యా ఆ నౌకాదళం ఈ సముద్రంలోకి రావటానికి వీలులేదు. ఈ మహాసముద్రపు జలాలను 'పరిచయం' చేసుకొనటానికి ఆగిరావటం ఎందుకో తెలియటంలేదు. అజలాలు ఉప్పగా ఉంటాయని అందరికీ తెలిసిందేకదా.

రక్షణ సన్నాహాలనుగురించి ప్రభుత్వం రెండుసభలకూ ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వుండాలనీ, బ్రిటన్‌లో అట్లా జరుగుతుందనీ శ్రీ ఏ. డి. మణి అన్నారు.

ఎ. సి. సి. త్వరలో విరమణ

రాజ్యసభలో మ్రోతివెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 19: ఆర్థికశాఖ బడ్జెట్ కోరును విరమించి, దానిస్థానే సవరించిన వ్యాయామ విద్యా పథకాన్ని ప్రవేశపెట్టే విషయం రక్షణ మంత్రిత్వశాఖ ఆలోచనలో ఉన్నదని, విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ భక్తదర్శన్ ఇవాళ రాజ్యసభలో శ్రీ ఆర్. ఎస్. ఖండేకర్ ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

ప్రణాళికా పద్ధతులలో మార్పుకు మహాత్మా యత్నం

రాష్ట్ర ప్రణాళికల రచనకు కొత్త ప్రమాణాలు ఏర్పడే అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 19:

ప్రణాళికాసంఘంలో కొన్ని మార్పులుచేసి, ప్రస్తుతం ఆ సంఘం అనుసరిస్తున్న పద్ధతులను సంస్కరించాలని సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇప్పుడు ఆయన ప్రణాళికా సంఘంలో పని చేస్తున్నవారిని గురించి పరిశీలన జరుపుతున్నారని, కొన్ని రంగాలలో పరిస్థితులు ఏమేమి భాగుం డకపోవడంవల్ల, అక్కడ కొన్ని మార్పులుచేసి ప్రణాళికా పద్ధతులు క్రమబద్ధం అయ్యేట్లు హేతుహితంగా వుండేట్లు చెయ్యాలని శ్రీ మెహతా అనుకుంటున్నారని తెలియవస్తున్నది.

అభిజ్ఞులు చెబుతున్నదాన్నిబట్టి శ్రీ మెహతా కొన్ని కొత్తరకం ప్రణాళికా పద్ధతులు ప్రవేశపెట్టి, అవి ఎట్లా పనిచేస్తాయో చూడాలనుకుంటున్నట్లు గూడ తెలియవస్తున్నది.

ముఖ్యంగా రాష్ట్రప్రణాళికలకు సంబంధించి కొత్త ప్రమాణాలను ఆయన ప్రవేశపెడతారని, ఆ ప్రమాణాల దృష్ట్యానే రాష్ట్రాల ప్రణాళిక తాలూకు రాష్ట్ర పథకాలు మదింపు చేయబడవని అనుకుంటున్నారు.

రాష్ట్ర ప్రణాళికల రచనలో రాజకీయ మైన ఒత్తిడులు, సందర్భాలు ఏమీ వచ్చేయ రాదని ఆయన ఆశిస్తున్నట్లు తెలుస్తున్నది. (నాఫెన్)

ఫలితం ఉంటుందనిపిస్తేనే క్రిస్టోఫ్‌తో సమావేశం

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు 19:

ఫలితం, ప్రయోజనం ఉండే సూచనలు కనిపిస్తే ప్రపంచ నాయకులలో ఎవరినైనా సరే కలుసుకొనటానికి తాను సిద్ధమేనని అధ్యక్షుడు జాన్సన్ అన్నారు.

అధ్యక్షుడు, తమ కచేరీగదిలో హఠాత్తుగా విలేకరులు అయిన పత్రికాగోష్ఠిలో ఈ అభిప్రాయం వెల్లడించారు. 'శ్రీ క్రుష్చేవ్‌ని ఇంతలో కలుసుకొనే అవకాశం వుందా, ఆ విషయమై మీ అభిప్రాయం ఏమిటి?' అని విలేకరులు అడిగారు. దానికి పై విధంగా సమాధానం చెప్పి, 'అటువంటి సూచనలు కనిపించినప్పుడు, నిర్ణయంచేసి, మీకు తప్పక తెలుపుతాను,' అని కూడా ఆయన అన్నారు.

అమెరికా రష్యాల మధ్య సంబంధాలను పెంపొందించటానికి ఉత్తమ మార్గం, ఈ ప్రపంచంలో 300 కోట్ల ప్రజలున్నారనీ, వారంతా రకరకాలుగా జీవించటమెట్లాగో తెలుసుకోవటమే ఈ దేశపు అధ్యక్షుడియొక్క, ప్రతిదేశపు ప్రతిపౌరుడియొక్క ప్రప్రథమ కర్తవ్యమనీ గమనించటమేనని కూడా శ్రీ జాన్సన్ అన్నారు. ఆ ప్రయత్నం సఫలం అయితే ప్రపంచంలో అత్యధికభాగానికి వినాశం ప్రాప్తిస్తుందని కూడా అన్నారు.

అమెరికా సైనికస్థావరాలలో శిక్షణను అంతముగావాలి భావించిన వాటిని ఎత్తివేయటం చేసే సంవత్సరంలో జరగవచ్చునని, అయితే 'సైనికశక్తి' యొక్కవోరుండ జాగ్రత్తపడతానని కూడా శ్రీ జాన్సన్ అన్నారు.

అధ్యక్షుడు సమితిలోనూ, ఈ గోష్ఠిలోనూ వెల్లడించిన అభిప్రాయాలు అట్లే ప్రపంచ యుద్ధాన్ని అంతం చేయటానికి సమర్థవంతమైనట్లు సోవియట్ రష్యా చర్చలద్వారా యుద్ధవిరమణకూ కృష్చేవ్ జాన్సన్ సమావేశం జరిగే అవకాశం లేదని పరిశీలకులు భావిస్తున్నారు. ఈలోగా శ్రీ జాన్సన్ మామూలు దౌత్యమార్గాలద్వారా ఉద్రిక్తతల ఉపశమనానికి యత్నిస్తారని వారిఅభిప్రాయం.

మిగ్ కర్మాగారంపై కొన్ని వదంతులు

జనరల్ టెయిలర్ ఖండన

న్యూఢిల్లీ, డిశంబర్ 19: రష్యా సహకారంతో నిర్మించటానికి పూనుకున్న 'మిగ్' విమాన కర్మాగార నిర్మాణ పథకాన్ని భారత ప్రభుత్వం వదలివేస్తున్నట్లు తనతో చెప్పినట్లు కొన్ని పత్రికలలో వడిగ వార్తలను నేడు అమెరికా రక్షణశాఖ అధిపతి జనరల్ టెయిలర్ ఖండించారు.

ఈ ప్రాజెక్టు అంచనాలు ఖర్చు అంచనాలు ఊరికే పెరిగిపోయినట్లు, అందువల్ల భారత ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిగా వదులుకుంటున్నట్లు జనరల్ టెయిలర్‌కు భారత ప్రభుత్వం చెప్పిందని వాషింగ్టన్‌నుంచి కొన్ని పత్రికా వార్తలు వచ్చాయి. ఆ విషయమై విలేకరులు ప్రశ్నించగా జనరల్ టెయిలర్ ఇట్లా అన్నారు. "నాకు ఆ విషయం ఏమీ తెలియదు. ఇవాళ్ల ఉదయం నేనుగూడా ఆ వార్తలను పత్రికలలో చూచాను. అయితే ఈ వ్యవహారాన్నిగూర్చి నాతో ఎవరూ మాట్లాడలేదు. నాకు ఏమీ తెలియదు."

జనరల్ టెయిలర్ నేటి ఉదయం కరాచీ బయలుదేరి వెళ్లారు.

కెన్నెత్ కువాండాతో ఇందిరాగాంధి చర్చలు

లుసాకా, డిశంబర్ 18: ఉత్తరరోడీషియా జాతీయనాయకుడు శ్రీ కెన్నెత్ కువాండాతో నేడు శ్రీమతి ఇందిరా గాంధీ చర్చలు సాగించారు. ఈ చర్చలలో విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్‌గూడా పాల్గొన్నారు. శుక్రవారందాకా వీరు ఇక్కడ వుంటారు.

నయాపైసలు మనిఆర్డరు

పైదరాబాద్, డిసెంబరు 19: ఐదు నయాపైసలకు రెండు మనిఆర్డర్లు హైదరాబాద్ మేయర్‌కు, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనరుకు అందినట్లు నిన్న ఇక్కడ తెలిసింది.

కార్పొరేషన్‌లో సోషలిస్టు సభ్యుడు శ్రీ దేవేంద్రపురి గోస్వామి ఈ మనిఆర్డర్లను పంపుతూ ఆ సొమ్ముమ సర్దారు పటేలు విగ్రహమునుండి పాత దండలను తీసివేయుటకు వినియోగించవలసిందిగా కోరారు. సర్దార్ జయంతి నాడు వేసిన దండలను ఇంతవరకు తీసివేయలేదని శ్రీ గోస్వామి అంటున్నారు.

అంతర్జాతీయ ఆహారసమితి డైరెక్టరు-జనరల్ డాక్టర్ బి. ఆర్. సేన్ ఈనెల 10-వ తేదీ వాటికన్ నగరంలో పోపును ప్రియివేటుగా కలుసుకొని తపాలాబిళ్లల ఆల్బమ్‌ను బహూకరించారు. —యు.పి.ఐ.]

ఆర్థికమంత్రికి శాసనసభ నాయకత్వం: సమాచారశాఖ

ఏ. సి. కిరహదార్లు, భవనాలశాఖ బదిలీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 19:

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇకముందు సాధారణ పరిపాలనాశాఖను మాత్రము చూస్తూ వుంటారు. ఆంధ్రప్రదేశ్ మంత్రుల పోర్టుఫోలియోల మార్పులుగూర్చి నేడు వెలువడిన అధికారప్రకటన ననుసరించి ప్రస్తుతము ఆర్థికశాఖను, సహకారశాఖను నిర్వహిస్తున్న శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి సమాచార ప్రచారశాఖలు, టూరిజం, శాసనసభలు, ఎన్నికల శాఖలు కూడా అప్పగించబడినవి. శాసనసభా నాయకుడుగా కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డిగారే వుంటారు.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలకు తోడు పి. డబ్ల్యు. డి. యావత్తు ఇకముందు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి క్రిందవుంటాయి. భవనాలు, రహదార్లు రేవులు, రైలు రవాణా, సివిల్ ఏవియేషన్, రోడ్లు వీరి క్రిందకి వస్తాయి.

శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ నుండి భవనాలు, రహదార్లశాఖలను తప్పించి లా అండ్ ఆర్డరు మినహా హోంశాఖ ఇవ్వబడింది.

శ్రీ పి. వి. నరసింహారావు నుండి సమాచార శాఖను తప్పించారు: ఇక ముందు న్యాయశాఖ జైళ్లు మాత్రము వీరిక్రింద వుంటాయి.

హోంమంత్రి శ్రీమీర్ అహమ్మదలీఖాన్ క్రిందనే ముస్లిం వక్ఫ్‌లు, వక్ఫ్‌బోర్డు, సలార్ జంగ్ ఎస్టేటులు వుంటాయి.

అటవీ పరిశ్రమల మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీ నరసయ్యకు ఇంతవరకు ముఖ్యమంత్రి చూస్తున్న భారీ పరిశ్రమలశాఖను కూడా వప్పగించారు.

విద్యార్థుల మేధస్సును పెంచడానికి పథకం

విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం పరిశీలనలోవున్నట్లు డా॥ కొఠారీ వెల్లడి

తిరుపతి, డిశంబరు 19:

విద్యార్థుల మేధస్సును పెంచటానికి, విశ్వవిద్యాలయ ప్రమాణాలను ఒకే విధంగా ఉంచటానికి జాతీయ సమైక్యతాభివృద్ధికి సాయపడగల పథకాన్ని విశ్వవిద్యాలయాల గ్రాంటుల సంఘం ఒక పథకాన్ని పరిశీలిస్తున్నదని ఆ సంఘాధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. కొఠారీ నిన్న ఇక్కడ సి. ఐ. విలేఖరికి వెల్లడిచేశారు.

ఈ పథకం ప్రకారం విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థులను భారత్‌లోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పరిశీలనకు పంపి, చదువుకోవటానికి పంపిస్తారు.

దేశంలోని విశ్వవిద్యాలయాలన్నిటికి సమానమైన ప్రమాణం ఒకటి ఉండాలని డాక్టర్ కొఠారీ నొక్కి చెప్పారు.

విశ్వవిద్యాలయం అయితే మొదటిది ప్రమాణం ప్రమాణానికి, పి.హెచ్. డి. డిగ్రీ అంతర్జాతీయ ప్రమాణానికి సరిపోవాలని ఆయన అన్నారు.

వివిధ పాఠ్యాంశాలలో ఉన్నత పరిశోధనకు విశ్వవిద్యాలయాల గ్రాంటుల సంఘం—న్యూఢిల్లీ, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ విశ్వవిద్యాలయాలను ఎన్నుకున్నదని ఆయన చెప్పారు. ఈ పథకంక్రింద ఈ సంఘం అంచనాలను పరిశీలించి; ప్రయోగశాలలు, ప్రత్యేక సిబ్బందికి అయ్యేఖర్చుకేగాక—నిధేశాలుండి వచ్చే ప్రాథమికకార్యక్రమాలకు ఖర్చులుసైతం భరిస్తుంది.

అయితే ఇప్పుడు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థుల హాస్టల్‌ను ఆవిష్కరించారు.

బ్యాంకులు పరపతి సంస్థలపై అదుపు

రిజర్వుబ్యాంకుకు అధికారాలు: లోక్‌సభలో బ్యాంకింగ్ బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబరు 19:

ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ఇవాళ లోక్‌సభలో, బ్యాంకింగ్ శాసనాలకు సంబంధించిన బిల్లును చర్చకు ప్రతిపాదిస్తూ, డబ్బు, పరపతి విధానంపై రిజర్వుబ్యాంకుకు ఎక్కువ అదుపు కలుగజేసేందుకు, నిధిగ పరపతి సంస్థల కార్యకలాపాలను సమన్వయం చేయగల అధికారం రిజర్వుబ్యాంకుకు సమకూర్చేందుకు ఈ బిల్లును తీసుకుని వచ్చామేగాని ఇందులో సిద్ధాంతసంబంధమైన ఉద్దేశ్యాలేవీ లేవని స్పష్టంచేశారు.

ఈబిల్లుమూలంగా వాణిజ్యబ్యాంకులు ప్రజల విశ్వాసానికి ఇలోభకంగా స్థాపించి దేశాభివృద్ధి కృషిలో ఎక్కువగా తోడ్పడగలవని రిజర్వుబ్యాంకు తన అధికారాలను దుర్వినియోగం చేయడంగాని, ఎవరిపైనా నిరంకుశమైన నడవడి తీసుకోవడంగాని జరగదని హామీ ఇచ్చారు.

బ్యాంకింగ్ కంపెనీకి సంబంధించి వ్యక్తి వారా తొలగించేందుకు రిజర్వుబ్యాంకుకు కల్పించిన అధికారం నంగతి ప్రస్తావించి, అటువంటివర్గాకు గురియైన వ్యక్తికేంద్ర ప్రభుత్వానికి అప్పీలుచేసుకొనే అవకాశ మిస్తూ ఈ బిల్లుకు ప్రభుత్వం ఒక సవరణ ప్రతిపాదించగలదని శ్రీ భగత్ తెలియజేశారు.

'డైరెక్టర్లను, తదితరులను తొలగించే అధికారం రిజర్వుబ్యాంకుకు ఇవ్వడం నిరంకుశమని కొందరు విజ్ఞప్తిచేశారు. అయితే ఇది సరిగాదు. రిజర్వుబ్యాంకు తొందరపడి ఆనాలో చితంగా వర్తనీయనుకోవడం అనుభవమన్న సంగతి ఇటువంటి డైరెక్టర్లనుగాని, తదితర ఉద్యోగులను కాని రిజర్వుబ్యాంక్ ఏ పరిస్థితులలో తొలగించాలో బిల్లులో స్పష్టంగా పేర్కొనబడింది. నిరంకుశంగా ఎవరినీ తొలగించే అవకాశం ఉండాలని మా ఉద్దేశ్యంకాదు.

"రిజర్వుబ్యాంక్ ఆదనంగా నియమించే డైరెక్టర్ల సంఖ్య, మొత్తం డైరెక్టర్ల సంఖ్యలో మూడోవంతుకు మించరాదని ప్రభుత్వం ఈ బిల్లుకు ఒక సవరణ ప్రతిపాదించవలసింది."

"బ్యాంకులు పరపతిసంస్థలు వీటిడబ్బులో చాలాభాగం వాటాదార్లకు చెందినది కాదు, డిపాజిటర్లకు చెందినది. కాబట్టి మామూలు వాణిజ్య పారిశ్రామిక సంస్థలకు చెందిన శాసనం ప్రకారమే బ్యాంకుల విషయంలో వ్యవహరించడానికి వీలులేదు. ఇప్పుడు బ్యాంకులపై కొన్ని నియంత్రణలు ఫలాయిస్తున్న అధికారాలు తప్పుగాకుండా చేసి తొలగించడం అవసరంకాబట్టి ఈ బిల్లుద్వారా స్వీకరించవలసిన అధికారాలు అన్యాయమైనవేమీ కావు" అని డైరెక్టర్ల తొలగింపు అధికారాన్ని సమర్థిస్తూ శ్రీ భగత్ వివరించారు.

"బ్యాంక్‌ల తరఫాకుచెందని ఇతర సంస్థలు డిపాజిట్లు స్వీకరించడాన్ని, క్రమబద్ధం చేయడానికి ఇంకా ఇతర ఆర్థిక సంబంధమైన సంస్థల కార్యకలాపాలను అదుపు చేయడానికి ఈ బిల్లుద్వారా స్వీకరిస్తున్న అధికారాలను గురించి శ్రీ భగత్ ఇలా అన్నారు.

"కొన్ని పారిశ్రామిక సంస్థలు, పరంలు, ప్రాఫిట్‌లు సంప్రదాయ సిద్ధంగా ప్రజలనుండి డిపాజిట్లు స్వీకరిస్తున్నాయి. ఈ లావాదేవీలను నిషేధించాలని ప్రభుత్వ ఉద్దేశ్యంకాదు. అయితే ఈ సంస్థలు ప్రభుత్వద్రవ్య, పరపతి విధానానికి అనుగుణంగా ప్రజలనుండి డబ్బు స్వీకరించి వినియోగించేయాలి, డిపాజిటర్ల క్షేమం కాపాడాలని ప్రభుత్వ సంకల్పం.

"బ్యాంకులుకాని ఈ ఇతరసంస్థలపై రిజర్వుబ్యాంకు ఇప్పటికిస్తున్న ప్రత్యేక అధికారాలు సక్రమంగా వినియోగంకావాలని కొందరు భయపడుతున్నారు. ఈ విమర్శ న్యాయంకాదు. కాని ఇటువంటి పరపతిసంస్థల విషయంలో రిజర్వుబ్యాంకు ఎటువంటి పక్షపాత వైఖరి అవలంబించదు. అంటే ఒక్క వాణిజ్యబ్యాంకుల ప్రయోజనాన్నే గాక బ్యాంకులు కాని ఇతర పరపతి సంస్థల ప్రయోజనం సంగతికూడా రిజర్వుబ్యాంకు ఆలోచిస్తుందని అర్థం."

నేరనిరోధ నిర్బంధ చట్టం

పొడిగింపునకు లోక్‌సభ సమ్మతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 19:

నేరనిరోధక నిర్బంధ (ప్రివెంటివ్ డిటెన్షన్) చట్టాన్ని మరో మూడు సంవత్సరాలపాటు పొడిగించే బిల్లును నేడు లోక్‌సభ 236-68 ఓట్లతో ఆమోదించింది.

ఓటింగు ఫలితాన్ని ప్రకటించగానే తిమ్మూనిస్టు, ప్రజాసోషలిస్టు, జనసంఘ్, సోషలిస్టు సభ్యులు సభనుంచి నిష్క్రమించారు.

రాష్ట్రాల్లో పింఛన్ డాక్టరు సహాయం

ఆర్థిక మంత్రులతో చర్చిస్తానని టి. టి. కె

న్యూఢిల్లీ, డిశంబరు 19: రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదార్లకు అటు దాకు ఆర్థిక సౌకర్యం కల్పించేవిషయమై ఆలోచనలనేనిచేగా తాను రాష్ట్ర ఆర్థిక మంత్రులను కోరనున్నట్లు కేంద్రమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి లోక్‌సభలో వెల్లడిచేశారు.

కేంద్ర ప్రభుత్వం పింఛనుదార్ల కటుంబాలకిస్తున్న ఆర్థిక సౌకర్యాన్ని రాష్ట్రప్రభుత్వ పింఛనుదార్లకు కూడా అమలుచేయవలసిందిగా అని శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రశ్నకు సమాధానంగా అయన అంగీకారం తెలిపారు.

ఈ విషయంలో తన ప్రమేయమేమీ లేదని, దాని అమలాం వచ్చినప్పుడు ఈ సమస్యను గురించి రాష్ట్ర ఆర్థికమంత్రులతో చర్చిస్తానని కేంద్రమంత్రి తెల్పారు.

జనరల్ హాస్‌పెల్ థైలర్, అమెరికా సేనాపతుల మండలి అధ్యక్షులు ఈనెల 16-న ఢిల్లీలో భారత సేనాపతులను వారి కార్యాలయంలో కలుసుకున్నారు. ఈ ఫొటోలోవున్నవారు వరుసగా సర్వసేనాని జనరల్ జె. ఎన్. చౌధురి, జనరల్ థైలర్, నౌకాదళాధిపతి వైస్-అడ్మిరల్ బి. ఎస్. సోమన్, విమానదళాధిపతి ఏర్-మార్షల్ ఎ. ఎం. ఇంజనీర్.

* వర్గ ప్రకటనలు *

కావలెను

ఎ. ఎం. ఐ. ఇ. ఏరోనాటికల్ ఇంజనీరింగు, ఆటోమొబైల్ ఇంజనీరింగు, అగ్రికల్చరల్, కోర్సులకు దరఖాస్తులు కోరబడుచున్నవి. వివరములకు, పోస్టుద్వారా విద్యనేర్చుకొనుచున్నవి. పోస్టుఖర్చు గలదు. ప్రస్పెక్టస్ కొరకు 1-25 న.పైసలు పంపవలెను. ప్రిన్సిపాల్, మధురై ఇంజనీరింగు కాలేజ్, మధురై-10. లేక బ్రాంచెస్: ఇండస్ట్రియల్ ఆఫ్ ఇంజనీరింగు కెమికల్, నాగార్జోన్, సైదాపేట, మద్రాసు-15.

కావలెను

ఇందుమూలమ్ముగ ప్రజలందరకును తెలియచేయునదేమనగా— నా క్షేత్రంలో నా గాలా సుబ్బన్న భార్య గాలా లక్ష్మి సుమారు 8 సంవత్సరములుగా నన్ను నిర్లక్ష్యముచేసి ఉన్నదనియు ఆమె ఎవరు ఎచ్చట ఉన్నదనియు కనిపించినచో నాకు తెలుపగలరనియు, ఆమెకు ఎవరైనా ఆశ్రయమిచ్చి కాపరము చేయగలరని, నిజమైనవారు తెలియ పరచినచో నేను వారికి తగిన బహుమతి ఇచ్చెదనని తెలియజేయుచున్నాను.
ఎ. పద్మనాభశాస్త్రి, సికింద్రాబాదు.

ఐ. ఆర్. పి. రేడియోలకు

ఆంధ్రప్రదేశ్ మండలంలో ఉత్సాహవంతులైన రేడియో డీలర్లు కావలెను. యువర్స్ ఇండస్ట్రియల్ ట్రాన్సిస్టర్స్, జనరల్ క్రొత్తపేట మూడు నాలుగు విడుదలైనవి. కావలసినవారు వ్రాయండి.
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు
కే. వరదరాజ్
బ్యాంక్ స్ట్రీట్ — హైదరాబాదు.

ది కే. సి. పి. లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు
38, మౌంటు రోడ్, మద్రాసు-6.

1956 కంపెనీల చట్టముయొక్క 190, 257, 261 సెక్షనుల ప్రకారము వాటాదార్లకు నోటీసు

మద్రాసులోని కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు నందు 1963 డిసెంబరు 30వ తేదీన ఉ॥ 11-30 గంటలకు జరుపబడుకంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశమునందు యీ క్రింది అంశము ప్రత్యేక తీర్మానముగా ప్రతిపాదింపదలియున్నట్లు, కంపెనీ సభ్యులలో నొకనినుండి 1956 కంపెనీల చట్టములోని 190 సెక్షన్ మరియు 257, 261 సెక్షనుల ప్రకారము నోటీసు దాఖలై యున్నదని యీ ప్రకటన ద్వారా సభ్యులందరికి నోటీసు యివ్వడమైనది.

"సిద్ధాంతం, శ్రీ అడుసుమల్లి సూర్యనారాయణగారి కుమారుడు శ్రీ అడుసుమల్లి వెంకట సుబ్రహ్మణ్యంగారిని, వీరు మేనేజింగ్ ఏజెంట్లలో ఆసోసియేట్‌గా నున్నవా, శ్రీ కొల్లి వర శ్రీరాములు భాగీచేయు కంపెనీ డైరెక్టరు స్థానములో నియమించడమైనదని తీర్మానించడమైనది.

వివరణ స్టేటుమెంటు:

శ్రీ అడుసుమల్లి వెంకటసుబ్రహ్మణ్యం మేనేజింగ్ ఏజెంట్లలో ఆసోసియేట్‌గాన, 1956, కంపెనీల చట్టముయొక్క 261 వ సెక్షన్ ననుసరించి, పై తీర్మానము ప్రత్యేక తీర్మానముగా ప్రతిపాదింపబడినది. శ్రీ అడుసుమల్లి వెంకట సుబ్రహ్మణ్యంగారు మంచి అనుభవశాలురు, వారిని కంపెనీ డైరెక్టరుగా నియమించుటకు కంపెనీకి మిక్కిలి లాభదాయకమని భావింపబడుచున్నది.

ఫర్ ది కే. సి. పి. లిమిటెడ్
ఫర్ వి. రామకృష్ణ నన్సు ప్రైవేట్ లి॥
(సం) వి. ఎల్. దత్
డైరెక్టర్, మేనేజింగ్ ఏజెంట్లు
మద్రాసు, 12-12-63.

దండకారణ్య-బలంగిర్-కిరుబురు రైల్వే ప్రాజెక్టులు

టెండరు నోటీసు

No. KB/52/63 తేది 13-12-63

కొత్తవలస-బైలాడిల్లా క్రొత్త రైల్వే లైను నిర్మాణము సందర్భములో "సిమిలిగూడ మరియు కరకవలస స్టేషనుల మధ్య గోస్తనీ నదిమీద 89.87 మైలు (వెయిన్ 993.42) వద్ద 361 నంబరు (3×100' గర్డర్లు) వంతెన కట్టుటకు-89.84 మైలు మరియు 89.91 మైలు వద్ద (గర్డర్లలో ఉక్కు పని మినహా) అప్రోచేసను యేర్పాటుచేయు పనితో సహా" చేయవలసిన పనులకై చీఫ్ ఆడ్మిన్‌స్ట్రేటివ్ ఆఫీసరు, డి. బి. కే. రైల్వే ప్రాజెక్టులు, వారీదువారు నిర్ణీత ఫారములలో టెండర్లు ఆహ్వానించుచున్నారు.

(1) టెండరు ఫారము చేయవలసిన ఎర్నెస్టు సొమ్ము రు. 1018/-

(2) టెండరులోపాటు పంపవలసిన సెక్యూరిటీ డిపాజిట్టు రు. 3057/-

(3) టెండర్లను 24-1-64 వ తేదీ మ॥ 3 గం॥ లకు అందుకొనబడి, అదేరోజు మ॥ 3-30 యీ క్రింది ఆఫీసునందు తెరువబడును.

పై పనికి సంబంధించిన కాంట్రాక్టు పనికై చెల్లించవలసిన బయానా సొమ్ము యీ క్రింద తెలిపిన విధముగా చెల్లించవలెను.

బేసిన్ బ్రిడ్జి	రు. 5000
రాయపురం	రు. 1500
తండియార్పేట	
మార్షలింగ్‌యార్డ్	రు. 5000
అరక్కోణం (బి జి & ఎం బి)	రు. 5000
మేల్పాకం	రు. 1500
కాట్పాడి	రు. 2500
జోలార్పేట	రు. 5000
మద్రాసు ఎగ్మూరు	రు. 1100
తాంబరం	రు. 500
చెంగల్పట్టు	రు. 1200

పై సొమ్మును, 21-1-1964 తేదీ మ॥ 3 గంటలలోగా, డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, రాయపురం, మద్రాసు-13 వారికి చెల్లించవలెను.

4. టెండర్లను డివిజనలు సూపరింటెండెంటు (మెకానికల్) దక్షిణ రైల్వే, మద్రాసు-13 వారికి 22-1-64 తేదీ మ॥ 3 గంటలలోగ దాఖలు చేయవలెను.

5. టెండరు ఫారములు పోస్టుద్వారా పంపుటకుగాను కలపబడే మనియార్డర్లు డివిజనలు పేమాస్టరుగారికే 18-1-64 తేదీకి తప్పక అందుకొనబడవు. కాని స్వయముగ టెండర్లను కొనదలచినయెడల టెండరు కైన సొమ్ము 21-1-64 తేది మ॥ 12 గంటలవరకు డివిజనలు పే మాస్టరుగారికి చెల్లించి పొందవచ్చును.

6. టెండరులోపాటు ఇట్టివారి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును జతపరచి పంపవలెను.

7. టెండర్లను డివిజనలు సూపరింటెండెంటు(మెకానికల్) రాయపురం, మద్రాసు-13 వారి ఆఫీసులో జరుగు టెండరుదారులు లేక వారి ప్రతినిధుల ఎదుట తేది 22-1-64 సా॥ 3-30 గంటలకు తెరువబడును.

8. డివిజనలు సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, మద్రాసు డివిజను, రాయపురంవారు ఏ కారణము లెఱుపకయే ఏ టెండర్లనైనను లేక అన్ని టెండర్లనైనను త్రోసివేయు అధికారము వహించియున్నారు.

డివిజనలు సూపరింటెండెంటు.
దక్షిణ రైల్వే, మద్రాసు డివిజను.
16-12-63.

రాజధాని వార్తలు

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, డిశం 18: గవర్నరు, శ్రీమతి వెంకటరమణమ్మ చంద్రారెడ్డి పర్యటనముండి రాత్రి రాజధానికి తిరిగి వచ్చారు.

న్యూయార్క్ ప్రతిమార్కెట్

న్యూయార్కు, డిసెంబరు 18: నూనె వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	33.60
ముగింపు ధర	33.60

TOBACCO CUROMETER
(టుబాకో క్యూరోమీటర్)
(యు. ఎస్. ఎ. తయారు)
స్టాకులు సిద్ధంగావున్నవి.
B. S. & F. Mart
"Pen Corner"
113, Armenian St., Madras-1.

శీతాకాలమునకు క్రొత్త రకములు

ఉన్ని, నూలు లేయారు దుప్పట్లు రు.నుండి
40"×80" సైజులో ... 9-94
ఉన్ని, నూలు బాంబే డైయింగ్ దుప్పట్లు 54"×90" సైజు 11-64
నూలు దుప్పట్లు చెక్స్ 54"×90" సైజు ... 17-50
ఉన్ని దుప్పట్లు 48"×85" సై. 15-50
రయమండ్ ఉన్ని దుప్పట్లు 54"×90" సైజు ... 31-50
ఉన్ని దుప్పట్లు చెక్స్ 62"×90" సైజు ... 28-75
ఉన్నితో లెనన్ శాలువలు 36"×72" సైజు ... 6-75
పట్టు శాలువలు 50"×100" సైజు ... 9-75
ఉన్ని శాలువలు 36"×72" సైజు 21-00
ఉన్ని శాలువలు 50"×100" సై. 31-50
ఇంగాక వివిధ రకములు మీవద్ద దొరకును.

ఇండియా సిల్క్ హౌస్,
(పబ్లిసిటీ డిపార్టుమెంటు సైజులన్నులో)
192, మౌంట్ రోడ్, మద్రాసు.2.
ఫోన్: 61299.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

తేది 1-4-1964 నుండి 31-3-1966 వరకు ఇరువదినాలుగు వెలలకాలము బేసిన్ బ్రిడ్జి, రాయపురం, తండియార్పేట మార్షలింగ్ యార్డు, అరక్కోణం, (బిజి & ఎంజి) మేల్పాకం, కాట్పాడి, జోలార్పేట, మద్రాసు ఎగ్మూరు, తాంబరం, చెంగల్పట్టు నందలి పెద్దుంలవద్ద ఫ్యూయల్ హాండిలింగు పనులకు సీలుచేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

2. టెండర్లను నిర్ణీత ఫారములో సీలు చేయబడిన కవర్లలోనే పంపవలెను. సరియైన ఫారములు కావలసినవారు వీటి ఖరీదు క్రింద ఐదురూపాయలు మాత్రం (నికరగముచేతనూ యీ సొమ్ము తిరిగి యివ్వబడదు) డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, రాయపురం, మద్రాసు-13 వారికి చెల్లించి పొందిన రశీదును డివిజనలు సూపరింటెండెంటు (మెకానికల్), రాయపురం, మద్రాసు-13 వారికి దాఖలుచేయుచు వారివద్దనుండి పొందవచ్చును.

3. పైన తెలిపిన కాంట్రాక్టు పనికై చెల్లించవలసిన బయానా సొమ్ము యీ క్రింద తెలిపిన విధముగా చెల్లించవలెను.

బేసిన్ బ్రిడ్జి	రు. 5000
రాయపురం	రు. 1500
తండియార్పేట మార్షలింగ్‌యార్డ్	రు. 5000
అరక్కోణం (బి జి & ఎం బి)	రు. 5000
మేల్పాకం	రు. 1500
కాట్పాడి	రు. 2500
జోలార్పేట	రు. 5000
మద్రాసు ఎగ్మూరు	రు. 1100
తాంబరం	రు. 500
చెంగల్పట్టు	రు. 1200

పై సొమ్మును, 21-1-1964 తేది మ॥ 3 గంటలలోగా, డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, రాయపురం, మద్రాసు-13 వారికి చెల్లించవలెను.

4. టెండర్లను డివిజనలు సూపరింటెండెంటు (మెకానికల్) దక్షిణ రైల్వే, మద్రాసు-13 వారికి 22-1-64 తేదీ మ॥ 3 గంటలలోగ దాఖలు చేయవలెను.

5. టెండరు ఫారములు పోస్టుద్వారా పంపుటకుగాను కలపబడే మనియార్డర్లు డివిజనలు పేమాస్టరుగారికే 18-1-64 తేదీకి తప్పక అందుకొనబడవు. కాని స్వయముగ టెండర్లను కొనదలచినయెడల టెండరు కైన సొమ్ము 21-1-64 తేది మ॥ 12 గంటలవరకు డివిజనలు పే మాస్టరుగారికి చెల్లించి పొందవచ్చును.

6. టెండరులోపాటు ఇట్టివారి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును జతపరచి పంపవలెను.

7. టెండర్లను డివిజనలు సూపరింటెండెంటు(మెకానికల్) రాయపురం, మద్రాసు-13 వారి ఆఫీసులో జరుగు టెండరుదారులు లేక వారి ప్రతినిధుల ఎదుట తేది 22-1-64 సా॥ 3-30 గంటలకు తెరువబడును.

8. డివిజనలు సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, మద్రాసు డివిజను, రాయపురంవారు ఏ కారణము లెఱుపకయే ఏ టెండర్లనైనను లేక అన్ని టెండర్లనైనను త్రోసివేయు అధికారము వహించియున్నారు.

డివిజనలు సూపరింటెండెంటు.
దక్షిణ రైల్వే, మద్రాసు డివిజను.
16-12-63.

కాళేశ్వరక్షేత్రం అభివృద్ధి

న్యాయశాఖమంత్రి సలహా

హైదరాబాద్, డిసెంబర్ 18: కరీంనగర్ జిల్లాలో నొకప్రముఖ కాళేశ్వరక్షేత్రాన్ని ఇటీవల వ్యక్తిగతంగా తాను సందర్శించి తేవలసిన న్యాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మొన్న కాళేశ్వరములో బసచేసి సంబంధిత అధికారులతో సమీక్షించి ఉన్నారు. మంత్రి మహారాష్ట్రం వంతాయరీసమితి అధ్యక్షులు శ్రీ వి. శ్రీనివాసరావు, శ్రీ రామసుందరాయన ప్రభృతులు స్వాగతము ఇచ్చారు.

మహాదేవపురంనుంచి కాళేశ్వరముకు వున్న సుమారు 8 మైళ్ల అటవీశాఖవారి రాస్తాను జిల్లాపరిషత్‌వారు తీసుకొని బాగుచేయాలని, వలగులు దాటా అరాస్తాను విస్తరించాలని, కాళేశ్వరం క్షేత్రోద్ధరణకు ప్రణాళిక వివిధ విధాలు ఇచ్చి ఈ క్షేత్రమును తొల్లింటి వైభవానికి తీసుకొన్నారాలని మంత్రి నిర్ణయించారు.

కాళేశ్వరములో నీటి ఏర్పాట్లకు మంత్రి ఉత్తరువులు నందిపెట్టారు.

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరమూర్తులను, అష్టభార్యాసహిత సదాపూర్ణ నటరాజులను అర్చించారు. మంత్రిగారు తీర్థప్రసాదాలు తీసుకున్నాక క్షేత్రోద్ధరణకు మార్గాలను మంత్రి పండితులతోను, మహాదేవపుర నాయకులతోను చర్చించారు.

మంత్రుల పర్యటన

హైదరాబాద్, డిశం 18: వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి డిసెంబరు 25న నిమాసములో త్రిచేంద్రము వెడతారు. ఆ మర్నాడు కోకోమీట్ దర్శిస్తారు. 27, 28 తేదీలలో అదనుకు సంబంధించిన కేంద్ర మంత్రి సమావేశములో పాల్గొంటారు. 29 కోయంబత్తూరు, కొచ్చిన్, 30 ఎర్నాకులము 31 పాలక్కాడు నీరాబార్ జనవరి 1 న సిలాంబార్ ప్లాంటేషనులు చూచి 2 వ తేదీన తిరిగి వస్తారు.

హైదరాబాద్, డిశంబరు 18: ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్. సంజీవరెడ్డి డిశంబరు 28 వ తేదీన నిజామాంలో హైదరాబాదు నుంచి ఢిల్లీ వెళ్తారు. 64 జనవరి మొదటి తేదీన హైదరాబాదుకు తిరిగివస్తారు.

రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి డిశంబరు 24 వ తేదీన కారులో మరి వేద వెళ్తారు. ఆ తర్వాత గుండేపూడి, బరహంపూర్, రసంపేల్ల గ్రామాలను సందర్శించి చిల్లంపల్లిలో బహిరంగసభలో ఉపన్యసిస్తారు. 25 వ తేదీన మాచెడ్, బి. కొత్తపల్లి, దొట్ల, నరసిములు పేటలను సందర్శించి, జైపూరులో బహిరంగసభలో ఉపన్యసిస్తారు. అ మర్నాడు రాజోలు, బుచ్చలింను సందర్శించి గుండ్రాతి మడుగులో బహిరంగసభలో ఉపన్యసిస్తారు, 27 వ తేదీన మోడుగులగూడెం, తాడ్లసంకేస, పంపల్లి, సిరోలి, రోడేళ్ల గూడెంను సందర్శిస్తారు. 28 వ తేదీన అప్పరాజపల్లి గ్రామాలను సందర్శించి, కమలాపల్లిలో బహిరంగసభలో ఉపన్యసిస్తారు. అ తర్వాత వీరు జామల్లపల్లికి బయలుదేరి వెళ్తారు.

వ్రణాలికా పంచాయతీరాజ్ శాఖామంత్రి డా. ఎస్. చెన్నారెడ్డి డిశంబరు 21 తేదీన విజయవాడకు బయలుదేరి వెళ్తారు. మర్నాడు మేదపాడు, మారుటేరు, తాడేపల్లిగూడెంలకు వెళ్తారు. తాడేపల్లిగూడెంలో ఆ సాయంకాలం రాష్ట్ర విద్యా సమావేశంలో పాల్గొంటారు.

డిశంబరు 23 తేదీన వీరు లొల్లవల్లి అక్కడ లొల్లవంతెనకు శంకుస్థాపనచేస్తారు. తర్వాత వీరు రాజమండ్రి వెళ్లి అక్కడ తూర్పు గోదావరి ఎలిమెంటరీ ఉపాధ్యాయుల సమావేశాన్ని ప్రారంభిస్తారు. ఆ సాయంకాలం భోపాలపట్నం వంతెనకు శంకుస్థాపనచేసి పెద్దాపురం సమితి కార్యాలయం భవనాలకు ప్రారంభోత్సవం చేస్తారు.

డిశంబరు 24 వ తేదీన తునివెళ్లి పాయకరావుపేటలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి శంకుస్థాపనచేస్తారు. తర్వాత కోటనందూరులో సమితి కార్యాలయం భవనాన్ని ప్రారంభిస్తారు. తిరిగి వీరు 25 వ తేదీనాటికి రాజధాని చేరుకుంటారు.

న్యూఢిల్లీ, డిసెం 18: పెద్ద పట్నాలలో ఇళ్లల్లో వాడకానికి ఇంధన వాయువు సరఫరా చేసేందుకు కేంద్ర ఇంధనపరిశోధన సంస్థ ఒక ముసాయిదా పథకం రచయారు చేసిందని, ప్రవీణుల సంఘం ఒకటి దానిని పరిశీలించి నిశ్చయమైన పథకాన్ని తయారు చేస్తుందని విద్యాశాఖ ఉపమంత్రి డాక్టర్ ఎం. ఎం. దాస్ నేడు లోక్‌సభలో చెప్పుకొచ్చారు.

ఈ ఇంధన వాయువు ఉత్పత్తి, పంపిణీలను దేశాన్ని 9 మండలాలుగా విభజించాలని ముసాయిదాలో వున్నట్లు కూడా ఆయన చెప్పారు.

SIGAI
ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: స్టీల్ స్ట్రీట్ హౌస్, 4 వ అంతస్తు, టిప్పూ రోడ్, బాంబే-1.
మద్రాసు/పోర్టు బ్లయర్
m. v. 'అండమాన్స్'
పై నౌక పోర్టు బ్లయర్‌కు 23-12-63 తేదీన బయలుదేరును. నౌక ఎక్కు ఏర్పాట్లు చెన్నుట్ స్టేషనులో ఉ॥ 8 గంటలకు ప్రారంభమగును. ఉ॥ 10 గంటలకు నౌక రేవు వదలును. ఇతర వివరములకు, ఏజెంటు: శే. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో
41, ఎస్. వెస్టు వీధి, మద్రాసు-1.
ఫోన్: 22761 గ్రాం: 'SHIPINDIA'

బ్రిటిష్ న్యాయమూర్తి లార్డు డెన్నింగ్ గౌరవార్థం మంగళవారంనాడు రాజాజీ హాలులో మద్రాసు ప్రధానన్యాయమూర్తి శ్రీ రామచంద్రయ్యర్ విందు చేశారు. ఆ సమయంలో శ్రీ వెంకటకృష్ణరావు గారిని (చూడ్డానికి ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ తండ్రి) శ్రీ డెన్నింగ్‌కు శ్రీ రామచంద్రయ్యర్ పరిచయంచేశారు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, డిశంబర్ 19: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. సన్నబియ్యం	70/83
2. దొడ్డుబియ్యం	54/55
3. అక్కుళ్ళబియ్యం	55.50/67
4. నంబరు 19 బియ్యం	55/60
5. గొటి బియ్యం	50/52
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. ఇ. కే. బియ్యం	
8. కునుసు బియ్యం	
9. ఢిల్లీ బోగలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	42/46
12. దాసి జొన్నలు	32/38
13. పచ్చ జొన్నలు	35/36.00
14. పసుపు	145/175
15. కందులు	63/65.00
16. ఎర్రకందులు	59.25
17. పెసలు	55/62.75
18. మినుములు	57/64.50
19. లంకలు	
20. శనగలు	58/59.00
21. ఉలవలు	26.62
22. బెల్లము	72/85
23. మిర్చి	90/180
24. చింతపండు	38/70
25. ఉరి గడ్డ	25/31.00
26. గోధుమలు	60/70
27. ఎర్రగోధుమలు	
28. కుక్క గోధుమలు	54/55
29. కుసుమలు	50/52.00
30. నువ్వులు	100/120
31. ఇలాతి పలుకు చిన్నవి	70/75.00
32. ఇలాతి నవ్వు పెద్దది	90/94
33. ఆముదాలు	59/60.50
34. పత్తి గింజలు	32/37
35. నూనె	16/16.75
36. పెద్ద కందిపప్పు	100/102
37. చిన్న కందిపప్పు	85/90
38. పెసరపప్పు	83/85
39. శనగ పప్పు	80/81
40. సీన శనగ పప్పు	64/67
41. మినపప్పు	81/83
42. లంక పప్పు	63/65
43. ధనియాలు	73/85
44. ఇలాతికాయ	

వెండిమార్కెట్

హైదరాబాద్, డిశంబర్ 19. నుముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. వెండి 1 కిలోగ్రాము	రు. 243-00
2. వెండి 10 గ్రాములు	రు. 2-50

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, డిశంబర్ 19:

వెండి కిలోగ్రాం	రు. 251.00
వెండి బిళ్లరధర (10 గ్రాములకు)	2.60

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద బిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి	రు. 166.00

వేరుశెనగ పిండి

(72 కిలోగ్రాములు బస్తా)	రు. 27.25

ఆముదం

(100 కిలో గ్రాం) తిరువత్తూరు	రు. 142

వేరుశనగకాయలు

మేలురకం వంట 80 కిలోగ్రాం బోల్డు	
సుపీరియర్	
శీతాకాలపు వంట	రు. 68-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)	
క్విలన్ యం. యస్.	రు. 51-50
ఆరోన్	రు. 50.50
రాజా	రు. 50.50

న్యూయార్కు, డిశంబరు 18: బడుగు దేశాల అభివృద్ధికి విజ్ఞానశాస్త్రము, పాంకేతిక విజ్ఞానము ఎట్లాతోడ్పడగలవో తెల్పుతూ సమితి ఆర్థిక సామాజిక సంఘానికి సలహా నివ్వబడుటకును ఏర్పాటు చేయబడిన నూతన సలహాసంఘంలో భారత సమాచారశాఖ సంచాలకులు ప్రొఫెసర్ ఎం. ఎస్. రాకర్ సమితి కార్యదర్శి ఒక సభ్యుడుగా నియమించబడు.

హైదరాబాద్ జట్టుకు పిచ్చయ్య నాయకత్వం

జాతీయ బాల్‌బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్: బాలుర, స్త్రీల జట్ల ఎన్నిక

హైదరాబాద్, డిశంబరు 19: డిశంబరు 25 న బెంగుళూరులో ప్రారంభం అవుతున్న లొమ్మిదవ జాతీయ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనే హైదరాబాద్ జట్టుకు జె. పిచ్చయ్య నాయకత్వం వహిస్తారు.

హైదరాబాద్ బాల్ బాడ్మింటన్ సంఘం కార్యదర్శి శ్రీ షాహిద్‌పాషా నిన్న ప్రకటించిన జట్టులోని ఇతర సభ్యులు: ఎం. ఎ. హుస్సేన్ (నైస్‌కిడ్స్), జహీద్‌పాషా, హనన్ ఆలీ అన్‌వర్; ఇక్బాల్; వెంకటేశ్వరరావు, వేణుగోపాల్.

అక్బర్ నాయకుడుగా ఎన్నిక చేయబడిన బాలురజట్టులో అక్బర్, సుదర్శన్, హామీద్, జసీత్, లాయక్‌అలీ, యూనస్‌లతీఫ్.

స్త్రీలజట్టులో ఈ క్రిందివారున్నారు: నసీరా మహమ్మద్‌ఆలా (కెప్టెన్), సరోజినీ సింగ్, జ్యోతిషామా, సుల్తానాబేగ్, శ్రీమతి రావు, మసూమా చగన్‌లాల్, నాజ్మా.

ఈ జట్లు డిశంబర్ 22 న బెంగుళూరుకు బయలుదేరుతున్నాయి.

గుంటూరు క్రికెట్

గుంటూరు, డిశంబర్ 19: డిసెంబరు 15 న గుంటూరు బ్లూస్ XI ఉమా XI ల మధ్య జరిగిన క్రికెట్ పోటీలో బ్లూస్‌జట్టు ఇన్నింగ్సు మరియు 42 పరుగుల తేడాలో ఉమా XI ను ఓడించారు.

స్కోరు వివరాలు: ఉమా XI మొదటి ఇన్నింగ్సు 53 పరుగులు ఎం. బి. కృష్ణ 14 (కె. బాబు 11 పరుగులకు 7 వికెట్లు పడగొట్టారు. మురళి 15 పరుగులులకు 1 వికెటు)

గుంటూరు బ్లూస్‌జట్టు:-143 పరుగులకు అంతా అవుటయారు. కె. బాబు 56 జగన్నాథ్ 20, చెన్నయ్య 15, భాస్కర్ 15, మధు 17 (ఉమా 43 పరుగులకు 4 వికెట్లు)

ఉమా XI 2 వ ఇన్నింగ్స్:-48 పరుగులకు అంతా అవుటయారు కె. రాసు 26 (కె. బాబు 19 పరుగులకు 6 వికెట్లు, మధు 25 పరుగులకు 2 వికెట్లు చెన్నయ్య 4 పరుగులకు 1 వికెట్టు).

భారత అంతర పాఠశాలల క్రీడలు

హైదరాబాద్, డిశంబర్ 19: ఈ నెల 21 న అహ్మదాబాద్‌లో జరుగనున్న అఖిల భారత అంతర ఉన్నతపాఠశాలల క్రీడల పోటీలలో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులుగా ఈ క్రింది వారు ఎన్నిక చేయబడ్డారు.

రాజలింగం (బార్టన్ హైస్కూల్ సికింద్రాబాద్); రామకృష్ణ, (అల్లాగుడా హైస్కూల్); మైకేల్, రాబర్ట్ (సెంట్ పాట్రిక్స్ హైస్కూల్) ఎం. ఎ. ఖుద్దూస్ (గవర్నమెంట్ హైస్కూల్, జిమ్నాస్టిక్ పూల్).

కుటుంబ నియంత్రణ విజయవాడలో ఉత్సవం

విజయవాడ, డిశంబరు 18: విజయవాడ పురపాలక ఆరోగ్యాధికారి, పురపాలక కమిషనర్ అధ్యక్షతన నేడిచ్చట కుటుంబనియంత్రణ దినోత్సవం జరిగింది. పట్టణంలోని వివిధ ప్రాంతాలలో కుటుంబనియంత్రణకు సంబంధించిన పోస్టర్లను ప్రదర్శించారు.

సాయంకాలం భారత మహిళామండలిలో డాక్టర్ కె. అచ్యుతమాంబగారి అధ్యక్షతన సభ జరిగింది, పెక్కురు నుండి డాక్టర్లు ప్రసంగించారు. కుటుంబ నియంత్రణకు సంబంధించిన సినిమాను కూడా ప్రదర్శించారు.

చక్కెర బ్లాక్‌మార్కెట్: 577 మంది అరెస్టు

లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 17: చక్కెరపై ఆంక్షలు విధించి నప్పటినుంచి ఇంతవరకూ, చక్కెర బ్లాక్‌మార్కెట్ చేసినందుకుగాను 577 మందిని అరెస్టుచేయటం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వాలనుంచి అందిన సమాచారం తెల్పుతోంది. 2579 చక్కెర బస్తాలు స్వాధీనం చేసుకోబడ్డాయని కూడా తెలుస్తోంది.

ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నేడు లోక్‌సభలో శ్రీ ఓంకార్‌లాల్ చేర్వాకు ఈవిషయం లిఖితపూర్వకంగా తెలియజేశారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7. ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

శనివారం, డిసెంబరు 21

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-15 (విజయవాడనుండి రిలే) 7-30 బృందగానం 7-45 దేశభక్తి పాటలు (హిందీ) 8-15 విజయవాడ వరె

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 (విజయవాడనుండి రిలే) 1-30 లలిత సంగీతము: 1-40 హిం. వా. 2-00 బి వరె 2-10 ఉ. వా. 2-20 బి వరె 3-30 బాలానందం.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వస్త్రతాంతం 6-20 జనరల్ 7-00 తె. వా. 7-15 ఘజల్, గీత్ 7-25 భోజన ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-30 బి వరె 8-30 ఢిల్లీ వరె 8-45 పరిచయ పత్రం 8-55 ఢిల్లీ వరె 9-15 ఉ. వా, 9-30 (ఢిల్లీ నుండి రిలే) 11-05 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

క డ ప

252.1 మీ (1190 కిలోహెర్జ్)

విశాఖపట్నం

322.6 మీటర్లు (930 కిలోహెర్జ్)

సా. 6-00 నుండి రాత్రి 9-30 వరకు (హైదరాబాద్ మాత్రమే)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరె.

(60.12 మీటర్లు)

8-00 ఎ వరె 9-00 ప్రసారసమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వరె 2-00 ఎ వరె. 3-30 ఎ వరె.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరె 6-20 (గ్రామస్థుల కార్యక్రమం 7-30 (మద్రాసునుండి రిలే) 8-55 ఎ వరె 9-15 ఢిల్లీ వరె 9-30 ఎ వరె 11-05 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-45 భక్తి రంజని: 6-55 సూక్తిముక్తావళి 7-15 సంగీత శిక్షణ 7-30 వాద్యబృందము 8-15 దేశభక్తి గీతాలు 8-30 ఆర్. కె. శ్రీకంఠన్.

మ॥ 12-30 (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 రేడియో కళాశాల 1-30 భారత దేశము: చైనా భూతము 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 (మద్రాసునుండి రిలే) 8-30 ఢిల్లీ వరె 8-40 లలిత సంగీతం 8-55

అంతర్జాతీయ పరిశీలన:

ఉపఖండాల సహకార్యం పాక్ ప్రతిపాదన

ఉభయ దేశాలు సమానమైన తగాదాలు ఉన్నాయి కాబట్టి సహకారం అవసరమని భుట్టో

కరాచీ, డిసెంబరు 19:

[illegible] మధ్య ముఖ్యమైన తగాదాలు ముందు [illegible] అయితేగాని ఉభయ దేశాలూ సరంగంలోనూ [illegible] సాధ్యంగానని పాకిస్తాన్ విదేశాంగమంత్రి [illegible] అన్నీ భుట్టో అన్నారు.

[illegible] పైనికాధికారివర్గం ఎత్తివేయటం, మార్షల్ లా ఇక్కడికి ఎత్తివేయటం, నవ్వటం [illegible] ఖండం రక్షణ బాధ్యతలు ఉపఖండ దేశాలూ [illegible] వాటే మాదిరి చేస్తారమోలు, శ్రీ భుట్టో జరిపిన పత్రికా గోష్ఠిలో ఒకరు [illegible] ఖరి సూచించి [illegible] అయిన పైనిధంగా అన్నారు. అమెరికా ప్రపంచ మొత్తాన్ని దృష్టిలో పెట్టుకొని చూస్తుంది కనుక అ విధంగా సూచించటం [illegible] అనీ, అది వారి వ్యూహాలకు అనుగుణమే కూడా అయిన ఉన్నారు.

బాండుంగ్, బెల్గ్రేడ్ తరహా సమావేశాలు పరస్పర సంబంధం లేనట్టివి కాదనీ, కనుక విస్తృతమైన ఆసియా ఆఫ్రికదేశాల సమావేశానికి ప్రతిబంధకం కానంతవరకూ విరుద్ధ దేశాలు వేరే సమావేశం కావటానికి తమకు అభ్యంతరం ఏమీ లేదనీ శ్రీ భుట్టో, ఆ విషయమై అడిగిన ప్రశ్నలకు జవాబుగా అన్నారు.

చైనాప్రధానిఫ్రిబరిలో పాకిస్తాన్ రావటం వల్ల అమెరికాతో సంబంధాలు చెడిపోయేమో అని ఒక విలేకరి అనగా శ్రీ భుట్టో ఆమాట విధంగా భావించడంలేదన్నారు. చైనా నాయకులను కలుసుకోవడంవల్ల చాలా మంచి జరుగుతుందని మేము ఆశిస్తున్నాము. ప్రధానమైన అంతర్జాతీయ సమస్యలపై వారి అభిప్రాయాలను విని అర్థం చేసుకోటానికి ప్రయత్నిస్తాము. 70 కోట్ల ప్రజలకు ప్రాతినిధ్యం వహించే నాయకుల అభిప్రాయాలను ఎట్లా అలక్ష్యం చేయగలం? అని శ్రీ భుట్టో అన్నారు.

'మరి అమెరికా విదేశాంగశాఖ శ్రీ చౌ ఇక్కడికి రావటం 'దురదృష్టకరం' అని వ్యాఖ్యానించిందికదా దానికేమంటారు?' అని అడుగగా శ్రీ భుట్టో ఇట్లా అన్నారు: తన యోగక్షేమాలకునీ; ప్రపంచశాంతికనీ హాని కలిగించేపని ఏదీ పాకిస్తాన్ చేయదు: పాకిస్తాన్ మైత్రిబంధాలుగలదేశంగనుక అమెరికా అభిప్రాయాన్ని మన్నించాలని అనేటట్లయితే అమెరికా భారతదేశానికి పెద్దపెట్టునచేస్తున్న సైనికసహాయంవల్ల పాకిస్తాన్ ఆందోళనను అమెరికా గ్రహించాలి అనటం న బ బు గు వుంటుంది.

శ్రీ లంకతో స్నేహం వృద్ధికాగలదని ఆయూబ్

అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ శ్రీ లంక లో వారంరోజులు పర్యటించి నిన్న స్వదేశం తిరిగి వచ్చారు. తమ ఈ యాత్రవల్ల ఆదేశంలో సంబంధాలు మరింత స్నేహపాయతం కాగలవని ఆయన అన్నారు. ముఖ్యంగా వ్యాపార సంబంధాలు చాలా వన్నిహితం అవుతాయన్నారు.

ఆయూబ్ శ్రీ లంక యాత్ర 'దిగ్విజయంగా' జరిగిందని పాకిస్తాన్ పత్రికలు విన్నస్తోత్ర పాఠాలు వల్లించాయి. అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ ఆసియాప్రజల మనస్సును 'నిర్భయంగా, నిర్మోహ మాటంగా' వెల్లడించే వ్యక్తిగా రూపొందారని 'డాన్' పత్రిక వ్రాసింది.

ప్రధాని నెహ్రూ ప్రస్తావకూడా తెచ్చి ఆయన ఆసియా నాయకత్వంకోసం 'ప్రాకులాడుతున్న వ్యక్తి'గా ఆపత్రిక చిత్రించింది.

చౌ ముక్కులోంచి రక్తం: వెంటనే వైద్యం

చైనాప్రధాని చౌ ఆస్వాన్ డాం సందర్శనం

ఆస్వాన్, ఈజిప్టు, డిసెంబర్ 18 :– చైనా ప్రధాని శ్రీ చౌ–ఎన్–లై నేడు ఆస్వాన్ డాంను సందర్శించారు. అక్కడి జలవిద్యుత్కేంద్రాన్ని తిలకిస్తున్నప్పుడు ఒక చోట ఆయనకు ముక్కువెంబడి రక్తం కారింది. ఆయన వెంటవస్తున్న ఆంతరంగిక వైద్యుడు [illegible]కు తక్షణం చికిత్సచేశారు తోడనే రక్తం కారడం ఆగింది. చౌ ఎన్లాయ్ తేరికగా ఊపిరిపీయగల్గారు.

అలసటవల్ల ఎండవల్ల చైనా ప్రధాని అస్వస్థత లోనైనట్టు కనబడుతున్నది.

టూరిస్టుల కారులో ప్రయాణం చేస్తున్న ఆయన టోకాచోట ఎండ తాడిడి టర్బుక్ లేక టాపు ఉన్న కారులోనికి మారారు.

తైరోనుండి ఇక్కడికి శ్రీ చౌ–ఎన్–లై రోపాటు ఆరబ్‌రిపబ్లిక్ ప్రధాని శ్రీ అలీ సబ్రీ, తదితర అధికారులు వచ్చారు. చైనా ప్రధానికి ఈ ప్రాంతపు ఈజిప్టు గవర్నర్, డాం పనిని నిర్వహిస్తున్న ముగ్గురు రష్యన్ నిపుణులు స్వాగతమిచ్చారు. అరబ్‌రిపబ్లిక్ రష్యా సహాయంతో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నది.

చైనా ప్రధాని, ఆయన బృందం అతిథి డాం ను సందర్శించి నేటి రాత్రి తిరిగి కైరో చేరుకుంటారు. మధ్యప్రాచ్య వార్తాసంస్థ ప్రకటించింది.

మలేషియా తాలూకు చేపల పడవలు

ఇండొనేషియా పట్టివేత

జకార్తా, డిసెంబరు 18 : మలేషియా తాలూకు చేపలపట్టే పడవలను ఇండొనేషియా గస్తీబోట్లు తమ ఆధీనంలోని సముద్రప్రాంతంలో ఒక దగ్గిలోనికి [illegible] పట్టుకున్నట్లు ఇంటర్నేషనల్ ప్రకటించింది.

ఆ పడవలలో రెండింటిని ఉత్తర సుమత్రాలోని తేవ్వలు తీసుకు వెళ్ళినట్లు చెప్పారన్నాయి.

పశ్చిమ బోర్నియోలో ఉన్న సిబూద్దులను [illegible] "ఆక్రమణల" పోరాటపర్వం జరుగుతున్నదని మలేషియా మరియు సింగపూర్ ప్రభుత్వాలు ఇండొనేషియా ప్రకటించారని. ఈ సంబంధంలో పోరాటశక్తులు జడివానలో ఇద్దరికి దెబ్బలు తగిలినట్లు గూడా ఈ రేడియో తెలియజేసింది.

కెరాన్ విచారణతాలూకు పత్రాలదాగుడుమూతలు

న్యూఢిల్లీ, డిశం 18: పంజాబు ముఖ్యమంత్రి శ్రీ కైరాన్‌పై విచారణకు సంబంధించిన పత్రాలపెట్టె ఒకటి, విచారణాధికారి శ్రీ ఎస్. ఆర్. దాస్ నవంబరు 19-న ఢిల్లీకి వస్తూవుండగా పోయిందనిదీశీయాంగవ్యవహారాల సహాయమంత్రి శ్రీ హజార్నవీస్ నేడు లోక్‌సభకు తెలియజేశారు.

అయితే ఆ కాగితాలన్నీ తర్వాత దొరికాయని, ఆ రాత్రే ఒక రైలు తాలూకు "బెడ్‌నాక్"లో ఆ కాగితాలపెట్టె కన్పించిందని గూడా ఆయన చెప్పారు.

ప్రజలను అణచడానికా కాశ్మీర్ సమస్య?

పాక్ పార్లమెంటులో ప్రశ్నకు నిరాకృతి

ఢాక్కా, డిసెంబరు 18: పాకిస్తాన్ ప్రజలను అణచివేయడంకోసం కాశ్మీర్ సమస్యను సాకుగా ఉపయోగించుకుంటూ, దాన్ని ఇంకా అట్టా అట్టే పెట్టడం జరుగుతోందా అని పాక్ పార్లమెంటులో ఒకసభ్యుడు వేసిన ప్రశ్నకు సభాపతి అనుమతిని నిరాకరించారు.

(పతిపక్షసభ్యుడు శ్రీ మెహబూబుల్ హక్ హోంమంత్రి శ్రీ హబీబుల్లా ఖాన్‌ను ఈ ప్రశ్న వేశారు.

అంతకుముందు కాశ్మీర్‌నుగురించి వచ్చిన కాన్ని ప్రశ్నలకు సమాధానంఇస్తూ భారత దేశం కాశ్మీర్ ప్రతిపత్తిని మార్చే ప్రయత్నాలు చేస్తున్నదని, ఈ సమస్య పరిష్కారం అయ్యేమార్గం ఏదీ కనుచూపుమేరలో కన్పించడంలేదని, అది మనకు ఆశాభంగాన్ని కల్గిస్తున్నదని పాక్ హోంమంత్రి చెప్పారు.



జాంజిబార్‌లో బ్రిటిష్‌ప్రతినిధి (అనాడెంటు) సర్-జార్జి మూరింగ్ (తెల్లని దుస్తులలో వున్నవారు) డిశంబరు 10-న దివరిదఫా ఆధిపాదళం సైనిక గౌరవ వందనాలు స్వీకరించి, స్వదేశానికి వెళ్ళిపోయారు. ఆ మరునాడు జాంజిబార్‌కు స్వాతంత్ర్యం సిద్ధించింది. —యు పి ఐ.]

కెనెడీ బొమ్మతో 50 సెంట్లు నాణాలు

వాషింగ్టన్, డిశంబరు 17: అధ్యక్షుడు శ్రీ కెనెడీ బొమ్మతో 50 సెంట్లు నాణాలను ముద్ర వేసేందుకు అమెరికా కాంగ్రెస్ ఆమోదించింది. నేడు ఈ ప్రతిపాదనను అమెరికా సెనెట్‌గూడా ఆమోదించింది.

అమెరికా కాంగ్రెస్‌తాలూకు క్రింది సభ దీనిని ఇదివరకే ఆమోదించింది. ఇక అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ సంతకం చెయ్యడమే తరువాయి.

అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ ఈ ప్రతిపాదనను స్వయంగా డిశంబరు 10 న కాంగ్రెస్‌కు పంపిన సందేశంలో చేసి వున్నారు.

మురికివాడల బిల్లుపై పరిశీలక సంఘం నివేదిక

తిరుమలరావుచే లోక్‌సభకు సమర్పణ

న్యూఢిల్లీ, డిశం 18: (మురికివాడల అభివృద్ధి, నిర్మూలనం) బిల్లుపై సమష్టి పరిశీలక సంఘం నివేదికను ఆ సంఘం అధ్యక్షుడు శ్రీ తిరుమలరావు నేడు లోక్‌సభముందు వుంచారు.

బిల్లులో అద్దెను గురించివున్న అంశాలు కొంతకఠినంగా వున్నందున వాటిని ఈ సంఘం సవరించింది. అద్దె అగ్గింపునకు సిఫార్సులు చేసింది.

అల్పసంఖ్యాక భాషా వర్గాలకు రక్షణ

రాష్ట్రాల కర్తవ్యంపై కేంద్రమంత్రి హితవు: నిర్దిష్టమైన సాధకబాధకాలపైమాత్రమే చర్య

న్యూఢిల్లీ, డిశం 18: ఆయా రాష్ట్రాల్లోని అల్పసంఖ్యాక భాషావర్గాలవారి సాధకబాధకాలను విభాలవ్యాప్తితో నివృత్తిచేయవలసిన బాధ్యత రాష్ట్రాలదేనని దేశీయాంగ వ్యవహారాలశాఖల మంత్రి శ్రీ ఆర్. ఎం. హజార్నవీస్ నేడు రాజ్యసభలో విశదం చేశారు.

అల్పసంఖ్యాక భాషవర్గాల కమీషనర్ సమర్పించిన యిరవై నివేదికను పరిశీలించటానికి సభలో మూడుగంటలపాటు జరిగిన చర్చకు సమాధానం చెబుతూ, నిర్దిష్టమైన ఒక యిబ్బందిని గురించి చర్చించుకొనవలసి వచ్చినప్పుడు, రాష్ట్రాలు చెప్పేది విన్నమీదట కేంద్రప్రభుత్వం చర్యతీసుకుంటూ దని శ్రీ హజార్నవీస్ పేర్కొన్నారు. సభలోజరిగిన సంగతులను రాష్ట్రాల కన్నిటికీ పంపుతామన్నారు.

అల్పసంఖ్యాక భాషలవారు సమయిబ్బందులను గురించి మొదట రాష్ట్ర అధికారులకు విన్నవించుకోవాలనీ, వెలువరి అధికారులు సహాయాన్ని అర్థించటం వారిస్వప్రయోజనాలకు, శేదుస్తులకు పాడికరమనీ మంత్రి సూచించారు.

"మరి రాష్ట్రాలలోను మెజారిటీ ప్రజల భాషకంటె యితర భాషలవారు చాలామంది ఉంటారు. ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వం మాతృభాష ద్వారానే వెలుపొందుతుంది. వారి పాలనా సమయంలో ఉద్యోగాలంటే ప్రజలను ఉద్యోగించటం. పట్టాలు తదితర [illegible] లంలో ఒక దశలోనైనా పట్టుకున్నట్లు లంటారా వార్తాసంస్థ ప్రకటించింది.

నియమను నిబంధనలను వారి స్వంతభాషలోనే ప్రజలకు వివరించాలి." అని శ్రీ హజార్నవీస్ చెప్పారు.

సంస్కృత భాషాధ్యయనాన్ని ప్రస్తావించి, విద్యార్థి ఏభాషలో పాండిత్యంసంపాదించాలన్నా సంస్కృతాన్ని విధిగా అభ్యసించాలని మంత్రి చెప్పారు. విద్యాబోధనలో సంస్కృతాన్నిగూడా చేర్చినట్లయితే మొత్తం విద్యాబోధన ప్రణాళికనే పునర్వ్యవస్థీకరించవలసి వుంటుందనీ, త్రిభాషా లేదా చాతుర్భాషా సూత్రంలో సంస్కృతాన్ని చేర్చటం ఎట్లా అనేది ఒక సమస్యగా వున్నదని మంత్రి తెలియజేశారు.

జాతీయ ప్రాజెక్టుగా నాగార్జునసాగర్

సంజీవరెడ్డి సూచనపై కేంద్రం పరిశీలన: డాక్టర్ రావు వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 18: నాగార్జునసాగర్ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా పరిగణించటంగాని లేదా చేయడం, దానికి పూర్తి పెట్టుబడి పెట్టటంగాని చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన ప్రతిపాదనను భారతప్రభుత్వం పరిశీలిస్తున్నదని నీటివనరులు, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డా. కె. ఎల్. రావు నేడు రాజ్యసభలో, శ్రీ శ్రీ రామరెడ్డికి యిచ్చిన లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు.

పథకానికి ఇప్పటివరకు 22 లక్షల 57 వేల ఎకరాల సాగుకు సరిపడే నీరు వినియోగం కాకుండా పోయిందని నీటివనరుల శాఖ మంత్రి డా. కె ఎల్. రావు నేడు రాజ్యసభలో తెలియజేశారు

వివరాలు: బీహార్–171 వేల ఎకరాలు; గుజరాత్–499 వేల ఎకరాలు; మధ్యప్రదేశ్ 20 వేల ఎకరాలు; మహారాష్ట్ర–37 వేల ఎకరాలు; మైసూరు–181 వేల ఎకరాలు; ఒరిస్సా–78 వేల ఎకరాలు; పంజాబ్–627 వేల ఎకరాలు; రాజస్థాన్–32 వేల ఎకరాలు; ఉత్తరప్రదేశ్–269 వేల ఎకరాలు; పశ్చిమ బెంగాల్–343 వేల ఎకరాలు

ఈ విషయాన్ని వ్యవసాయోత్పత్తి మండలి పరిశీలిస్తుందనీ, అ పథకాన్ని లాభకరంగా ఉత్పత్తి చేయటంకోసం, పరిశ్రమల ఎక్కువ భూమిని వినియోగించుకోవటానికి రావలసినదిగా రాష్ట్రాలను కోరివున్నదనీ శ్రీ శ్రీరామరెడ్డికి సమాధానంగా మంత్రి చెప్పారు

హిందూమహాసముద్రం: సప్తమ నౌకాదళం

ప్రతిపాదనపై వ్యాఖ్యకు జాన్‌సన్ నిరాకృతి: జార్జిబాల్‌తో బి. కె. నెహ్రూ చర్చ

వాషింగ్టన్, డిసెంబరు 19:

అమెరికా సప్తమ నౌకాదళం తాలూకు కొంతబలాన్ని హిందూ మహాసముద్రంలో త్రిప్పడాన్ని గురించిన ప్రతిపాదనపై నిన్న పత్రికావిలేఖరులు అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్‌ను ప్రశ్నించారు. అయితే ఆయన ఆ ప్రతిపాదనపై వ్యాఖ్యానం చెయ్యడానికి నిరాకరించారు.

"ఈ విషయంలో ఏమి ప్రకటన చెయ్యాలన్నా, ఆ బాధ్యత రక్షణశాఖది" అన్నారు.

జార్జి బాల్‌తో బి. కె. నెహ్రూ చర్చ

ఇది ఇట్లా వుండగా భారత రాయబారి శ్రీ బి. కె నెహ్రూ నేడు అమెరికా విదేశాంగ శాఖ ఉప కార్యదర్శి శ్రీ జార్జి బాల్‌ను కలుసుకొని ఉభయదేశాలకు సంబంధించిన సమస్యలపై చర్చ సాగించారు.

విదేశాంగమంత్రి శ్రీ రస్క్ ప్రస్తుతం లండన్‌లో వున్నారు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత శ్రీ నెహ్రూ ఆయనతోగూడా మంతనాలు జరిపి తర్వాత భారత ప్రభుత్వంతో మంతనాలకోసం ఢిల్లీకి వస్తారు.

హిందూ మహాసముద్రంలో సప్తమ నౌకాబలం సంచారాన్నిగూర్చి భారత ప్రభుత్వంతో అమెరికా ప్రభుత్వం మాట్లాడుతున్నప్పుడు ఈ సమావేశం జరిగినందువల్ల, శ్రీ బాల్–శ్రీ నెహ్రూలు అదే విషయమై చర్చించి వుంటారని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇండొనీషియాకు ఆయుధాలు

అమెరికా సరఫరా చెయ్యదు

వాషింగ్టన్ డిశంబర్ 18 : మలేషియాతో విరోధంలో ఇండోనీషియాను బలపరచే విధంగా అమెరికా అదేశానికి ఆయుధాలు సరఫరా చెయ్యదని అమెరికా విదేశాంగ శాఖవారు నేడు ప్రకటించారు.

ఇండొనీషియా రవాణా విమానాలకు విడిసామానులు సరఫరా చేసేందుకుగాను అమెరికా ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చింది, ఈ విషయమై ప్రశ్నించగా ఈ విదేశాంగ శాఖవారు అమెరికా ప్రభుత్వ విధానాన్ని విశదంచేస్తూ పై ప్రకటన చేశారు.

యు. పి. లో ఇంకో మంత్రికి ఉత్తరం

కాంగ్రెస్ కార్యదర్శినుండి

లక్నో, డిశంబర్ 18: యు. పి. స్థానిక స్వపరిపాలనామంత్రి శ్రీ చతుర్భుజీ శర్మకు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చంద్రజీత్ ఒక ఉత్తరం వ్రాసినట్లు తెలుస్తున్నది.

శ్రీ శర్మ యు. పి. లో మంత్రిగానే గాక రాష్ట్రకాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగాగూడా వుంటున్నారు. అందువల్ల ఈయనకు వచ్చిన ఉత్తరం గూడా శ్రీ త్రిపాఠీకి వచ్చిన ఉత్తరం వద్దతిలోనే వున్నట్లు తెలుస్తున్నది. "ఉంటే మంత్రిగా వుండండి: లేదా రాష్ట్రకాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా వుండండి. రెండు పదవులలో ఒక్కసారి వుండేందుకు వీలులేదు" అన్న ధోరణిలో ఈ ఉత్తరం వున్నదట.

ఈ ఉత్తరంపై శ్రీ శర్మ అభిప్రాయం ఏమో వెంటనే తెలియరాలేదు. ఇందుకు జవాబు వ్రాసేందుకు ఆయన కొంత వ్యవధి తీసుకుంటున్నారు.

మధ్యప్రాచ్యంలో సమితి సైన్యం

సేనానిగా జనరల్ ఓస్వాల్డో మోత్తా నియామకం

న్యూయార్కు, డిశంబర్ 18: మధ్యప్రాచ్యంలో సమితి సైన్యం అధిపతిగా ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్, జనరల్ ఓస్వాల్డో డి ఆరేజ్ మోత్తాను (బ్రెజిల్) నియమించారు.

ఇప్పటిదాకా లెఫ్టినెంట్ జనరల్ పి. ఎస్. గ్యాని (భారత్) ఈ సైన్యం అధిపతిగా వున్నారు.

జనరల్ ఓస్వాల్డోమోత్తా (బ్రెజిల్ పదాతిబల సర్వసేనాని. జనవరిమధ్యలో ఈ క్రొత్త పదవిని స్వీకరిస్తారు.

హిందీలో సర్వీస్ కమీషన్ పరీక్షలు

తేదీ ఏదీ నిర్ణయం కాలేదని నందా వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 18 : యూనియన్ పబ్లిక్ సర్వీస్‌కమీషన్ పరీక్షలు హిందీలో జరపాలనే విషయంలో తేదీ ఏదీ నిర్ణయం కాలేదని దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఇవాళ లోక్‌సభలో చెప్పారు.

ఈ విషయం యాత్రు పరిశీలనలో ఉన్నదని ఈ పరిశీలన పూర్తి అయి తేదీ నిర్ణయమైనప్పుడు ప్రకటించబడుతుందని కూడా శ్రీ నందా అన్నారు.

బర్మాలో పాకిస్తానీల అక్రమ ప్రవేశం

రంగూన్, డిశంబర్ 18: పాకిస్తాన్ నుంచి జనం అక్రమంగా బర్మాలో ప్రవేశించేట్లు పాక్ ప్రభుత్వం చేస్తు ప్రజలను ప్రోత్సహిస్తున్నదనీ, ఇట్లా బర్మాలో ప్రవేశించిన చాలామంది పాకిస్తానీలను వెనక్కు పంపే ఉత్తర్వులను బర్మా ప్రభుత్వం జారీ చేసిందని "బర్మాస్" అనే బర్మా పత్రిక వ్రాసింది.

కృపలానీపై ఆరోపణలు

విచారణసంఘ నియామకం తన పనికాదని సభాపతి

న్యూఢిల్లీ, డిశంబర్ 15: లోక్‌సభలో చేయబడిన ఆరోపణలను గురించి విచారించేందుకు విచారణసంఘాన్ని అంటూ నియమించడం తమ పనికాదని సభాపతి సర్దార్ హుకుంసింగ్ అన్నారు.

డిశంబరు 16 న అవాస్తవికవలానీ ఒక ప్రకటనచేస్తూ, ఆగస్టులో అవిశ్వాసతీర్మానంపై చర్చ జరిగినప్పుడు ఇద్దరుసభ్యులు తనపై చేసిన ఆరోపణలను గురించి విచారణ చెయ్యడానికి ఒక సంఘాన్ని నియమించవలసిందిగా కోరివున్నారు. ఆ అభ్యర్థనలను పురస్కరించుకొని సభాపతి నేడు ఇట్లా చెప్పారు.

"ఒకరు ఒక ప్రకటన చేసినప్పుడు; దానిని ఇంకొకసభ్యుడు సవాలుచేశారుకోండి; అప్పుడు ఆ అవతలిసభ్యునికి; ఇద్దరువుండగా, ఇంకో ప్రకటనచేసే అవకాశాన్ని కల్పిస్తాను. తిరిగి మొదటిసభ్యుడు తనకు ఇంకోప్రకటనచేసే అవకాశాన్ని ఇస్తేంచమంటే; ఆ అవకాశంగూడా ఇవ్వగలను. అప్పుడు రెండుప్రకటనలు సభవారి ముందు వుంచబడతాయి. సభ రికార్డులలో భాగాలైపోతాయి. ఇక ఆ విషయంపై విచారణకు ఒక సంఘాన్ని వేయడంఅంటూ సభాపతి చేయడు. అది సభవారికి సంబంధించిన హక్కు. ఇందుకు వేరే ఒక ప్రతిపాదనవస్తే, సభవారు దానిని పరిశీలించవచ్చు. ఆరోపణలను గూర్చి విచారణ జరపవచ్చు; నిర్ణయాలు చెయ్యవచ్చు."

జనరల్ టేలర్ నీఫా సందర్శనం

న్యూఢిల్లీ, డిశం 18: అమెరికా సర్వసైనికాధికార వర్గాధ్యక్షుడు జనరల్ టేలర్ నీఫారంగంలో విమానం సంచారంలో ఈ సాయంత్రం ఢిల్లీకి తిరిగివచ్చారు. ఈ సంచారంలో ఆయనతోగూడా జనరల్ చౌధురీ, అమెరికా రాయబారి శ్రీ బాల్స్ వున్నారు.

హైదరాబాద్ కృత్రిమ ఔషధాల ఫ్యాక్టరీ

30 శాతం యంత్రాలు సిద్ధం: సాపనపని త్వరలో ప్రారంభం

న్యూఢిల్లీ, డిశంబరు 18 : ఋషీకేశ్ (ఉత్తరప్రదేశ్) హైదరాబాద్ మదరాసుల వద్ద ఔషధ కర్మాగారాలను స్థాపించటంలో భారత ఔషధాలు, ఔషధ పరిశ్రమ సంస్థ, సంతృప్తికరంగా పని సాగిస్తున్నట్లు నేడు లోక్‌సభకు సమర్పించబడిన ఒక ప్రభుత్వనివేదికను బట్టి తెలుస్తున్నది.

ఈ మూడు కర్మాగారాలు సోవియట్ సహాయ సహకారాలతో నెలకొల్పబడుతున్నాయి.

సోవియట్ ఔషధ ఒడంబడిక ప్రకారం, ఏర్పాటుచేయబడిన యంత్రాలు యంత్ర సామాగ్రిలో 30 శాతంవైగా ఫ్యాక్టరీ స్థలాలకు యిప్పటికే చేరుకుంటి, పిటిని స్థాపించేపని త్వరలో ప్రారంభం అవుతుందని యీ నివేదిక తెలిపింది. పిత్రదవోట్ల దేయు సామాగ్రిని సరిచేయటం జరుగుతుంది.

సోవియట్ యూనియన్‌తో 1955 లో కుదుర్చుకున్న ఒక ఒడంబడిక ననుసరించి హైదరాబాద్‌ఫ్యాక్టరీ ఏడాదికి 850 టన్నుల కృత్రిమ ఔషధాలు, 4560 టన్నుల ఇంటర్మీడియేట్లు తయారుచేయవలసివుంది.

TRAYONS

ట్రేయాన్స్ ట్రేయోఫేన్‌తో

పాక్ చేస్తే మీ అమ్మకం పెరుగగలదు



మీఖాతాదారులు ఇట్టే తేలికగా తీసికొని పోగలందులకు అనువుగాను కొనబోయే ముందు వాటిని చూడడానికి వీలుగాను మీరు అమ్మే వస్తువులను ప్యాక్‌చేసి వుంచడం సర్వదా మంచిది. అయితే, మీరు అమ్మే వస్తువులను విడిగా వుంచితే, తడవ తడవ వచ్చే ఖాతాదారులు తిసి చూడడంవల్ల అవిగాలికి ఎండడమేగాక, చెడిపోవచ్చు కూడా. అందుచేతనే రోజు రోజుకూ తమ వస్తువులను ట్రేయాన్స్ ట్రేయోఫేసితో ప్యాక్‌చేసే ఉత్పత్తిదారుల సంఖ్య పెరుగుతున్నది.

స్టాకిస్టులు :

రేయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్

6, శెంబుదాస్ స్ట్రీట్, మద్రాసు-1

ఫోన్: 21641 గ్రామ్స్: "CELYARN"

బ్రాంచీలు :

ఫోన్: 3253. గ్రామ్స్: "CELYARN" 68/416, మెయిన్ రోడ్, సేవాపేట,సేలం

ఫోన్: 2598. గ్రామ్స్: "CELYARN" 114/ఎ, సౌత్ మాసీ స్ట్రీట్, మదురై.

ఫోన్: 4425. గ్రామ్స్: "RAYONS" ఇండియా లైఫ్ బిల్డింగ్, తిరువి రోడ్డు. కోయంబత్తూరు.

ఈ అరిగిపోయిన టైరు మరో 40,000 మైళ్లు వస్తుంది

ఒకబస్ లేక లారీ టైరు ఎప్పుడైనా అరిగిపోతే అది ఈయగల అదనపు మైలేజీ రిట్రెడింగ్ విశిష్టతమీద ఆధారపడి ఉంటుంది. టివియస్‌వారు చేసే శాస్త్రయుక్తమైన రిట్రెడింగ్ వల్ల టైరు తరుగా తిరుగా రిట్రెడ్ చేయించుకోడానికి వీలుగా ఉంటుంది. మీకు అదనంగా 40,000 మైళ్లదాకా వస్తుంది.

టివియస్ రిట్రెడ్‌లు ఎందుకు అదనపు మైలేజీని ఇస్తాయి

టివియస్‌వారి రిట్రెడింగ్‌ప తీసుకు లాబడ్డ టైరులో చిన్న చిన్న గాజు పెండలు వేసలు కనబడ్డాయి. అవి లోపం కేసింగ్‌లో గ్రుచ్చుకొనివున్నట్లుగా అన్పి చిక్కులు కలిగిస్తాయి. టివియస్‌లో అతి జాగ్రత్తగా పరిశీలించబడి ఈ చిన్న చిన్న వలుసులను కనుగొంటారు.

టివియస్ కేసింగ్‌ను గట్టి పరుస్తారు

బెల్టులను తొలగించి కేసింగ్‌ను క్షుణ్ణంగా గట్టిగా చేయడంవల్ల టైరు తరిగి తరిగి రిట్రెడ్ చేయడానికి వీలవుతుంది.

వదరన్ రోడ్‌వేస్‌వారు సాధారణ నడుపుతున్న 3.2 కోట్ల బస్సులు మరియు లారీ మైలేజీమీద టివియస్ రిట్రెడ్‌లు పరీక్ష జరింపబడి ప్రతిపాదింపబడ్డాయి. టివియస్ రిట్రెడ్‌లువల్ల మీకు సమయాయకంగా టైరు చాలా మైళ్లు వస్తుంది. కాబట్టి మీ సొమ్ము ప్రతి రూపాయికి అదనపు టైరు మైళ్లు వస్తాయి.

భారతదేశములో టివియస్ రిట్రెడ్‌చేసి పెద్ద సంస్థే

టివియస్ కేసింగ్‌ను గట్టి పరుస్తారు

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్ వంశ)

మధురై - మద్రాసు - కోయంబత్తూరు - పింగుబుడు - తిరుపత్తూరు

గింటుల పంచాంగం

శ్రీ శోభకృత్తు నం॥ పౌష శుద్ధ
చవితి

1963 నం॥ డిసెంబరు 20 శుక్రవారం
శు॥ చవితి వ. 2-11, శ్రవణం
వ. 3-59; వర్జ్యం రా. 8-9 ల
9-49 కు.

శు॥ పంచమి డిసెంబరు 21 శనివారం
శ॥ పంచమి వ. 2-42; ధనిష్ఠ
సా. 5-0; వర్జ్యం రా. 12-20 ల
1-58 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరమాణము పరమధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృత్తు నం॥ పౌష శుద్ధ
చవితి
శుక్రవారం

సమితి సంఘాలు

భద్రతామండలి, ఆర్థిక సామాజిక మండలుల సభ్యత్వాన్ని పెంచాలనే తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ మొట్టమొదటిసారిగా బ్రహ్మాండమైన మెజారిటీతో ఆమోదించడం, ఆసియా ఆఫ్రికాదేశాలు ఘనవిజయంగా గర్వించతగ్గ విషయం. భద్రతామండలి, ఆర్థిక సామాజిక మండలి ఐక్యరాజ్య సమితికి ప్రధానమైన ఉపాంగాలు. ప్రపంచంలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రపంచసంస్థ యొక్క ఉన్నత కార్యనిర్వాహకవర్గంగా వ్యవహరించడం భద్రతామండలి పని. సుఖ సౌభాగ్యాలతో తులతూగే నవ ప్రపంచ నిర్మాణానికి తోడ్పడటం ఆర్థిక సామాజిక మండలి పని. 1945 లో ఐక్యరాజ్యసమితి స్థాపించబడినప్పుడే ఈ రెండూ (వీటితో పాటు ధర్మకర్తృత్వ మండలి, అంతర్జాతీయ న్యాయ స్థానం కూడా) ఏర్పాటయ్యాయి. అప్పట్లో 170 కోట్ల ప్రజలకు ప్రాతినిధ్యం వహించే 50 స్వతంత్ర రాజ్యాలతో మాత్రమే సమితి ఏర్పాటైనందున ఆనాటి అవసరాలకు సరిపోను భద్రతామండలి సభ్యత్వం 11 గానూ, ఆర్థిక సామాజిక మండలి సభ్యత్వం 18 గానూ నిర్ణయింపబడింది. పైగా ఆనాడు ఆసియా ఆఫ్రికా ఖండాలలో ఇన్ని స్వతంత్రరాజ్యాలు లేవు. ఇప్పుడు ఆసియా ఆఫ్రికా ఖండాలలో ఎన్నో రాజ్యాలు స్వతంత్రమై సమితి సభ్యత్వాన్ని పొందాయి. ఇప్పటి సమితి సభ్యత్వం 113 లోనూ ఆసియా ఆఫ్రికాదేశాల సభ్యత్వమే దాదాపు 60 వరకూ ఉంది.

సమితి సభ్యత్వంలో ఇంతటి మార్పు వచ్చినా, సమితికిచెందిన ఈప్రధాన సంస్థల సభ్యత్వంలో మార్పు రాకపోవడం శోచనీయం. అందుకనే మండలి సభ్యత్వాన్ని 11 నుంచి 15 వరకూ, ఆర్థికసామాజిక మండలి సభ్యత్వాన్ని 18 నుంచి 27 వరకు పెంచాలని 37 ఆఫ్రేషియా రాజ్యాలు కోరాయి. ఎన్నికద్వారా భద్రతా మండలిలో భర్తీ అయ్యే 10 స్థానాలలో 3 ఆఫ్రికా దేశాలకు, 2 ఆసియా దేశాలకు, ఆర్థిక సామాజిక మండలిలో కొత్తగా ఏర్పాటయ్యే స్థానాలలో 8 ఆఫ్రేషియా రాజ్యాలకు ఇవ్వాలని అడిగాయి. సమితిలో సగానికిపైగా సభ్యత్వం కలరాజ్యాలు ఈ సంస్థలలో తమ కెక్కువ ప్రాతినిధ్యం అడగటంలో ఏమాత్రం తప్పులేదు. ఇది గ్రహించే ఆఫ్రేషియా రాజ్యాల అభ్యర్థనను సర్వప్రతినిధి సభ పెద్ద మెజారిటీతో ఆమోదించింది.

అయితే ఇంతమాత్రంతో పని సానుకూలమైనట్లు కాదు. ఆఫ్రేషియా దేశాల అభ్యర్థన ప్రకారం సమితికిచెందిన ఈ రెండుసంస్థలు విస్తరింపబడాలంటే, సమితి ధర్మప్రణాళికను సభ్యత్వరాజ్యాలలో 2/3వంతుల మెజారిటీతోను, శాశ్వతసభ్యత్వంగల ఐదు అగ్రరాజ్యాల ఆమోదంతోను సవరించవలసిఉంది. ఇప్పటి తీర్మానంపై సర్వప్రతినిధి సభ ఓటింగ్‌నుబట్టి ప్రణాళిక సవరణకు 2/3 వంతుల మెజారిటీ ఖాయమేగాని, శాశ్వత సభ్యత్వంగల ఐదు రాజ్యాల ఆమోదం పొందటమే కష్టం. ఈ ఐదు రాజ్యాలు భద్రతా మండలి, ఆర్థికసామాజికమండలి సభ్యత్వ విస్తరణ తీర్మానాన్ని ఇదివరలో మాదిరే ఇప్పుడూ ప్రతిఘటించాయి; రష్యా ఫ్రాన్సులు వ్యతిరేకంగా ఓటు చేశాయి; బ్రిటన్ అమెరికా కామంటాంగ్ చైనాలు ఓటింగ్‌లో పాల్గొనకుండా గైరుహాజరైనాయి.

సమితిలో చైనాకు స్థానం ఇవ్వనంతవరకూ, సమితి సంస్థల సభ్యత్వ విస్తరణకు ఒప్పుకోబోమని రష్యా వాదం; చైనా లేకుండా సమితి వ్యవహారాలు సాగడానికి అభ్యంతరం లేనప్పుడు, సమితి సంస్థల సభ్యత్వ విస్తరణకు అభ్యంతరం ఎందుకు ఉండాలో, చైనాకు దీనికి ముడి ఏమిటో తెలియదు; అయినా సభ్యత్వం పెంపుకు చైనా అనుకూలంగా ఉన్నప్పుడు చైనాపేరుచెప్పి రష్యా ఎందుకు ప్రతిఘటిస్తున్నదో బోధపడదు; సభ్యత్వ విస్తరణవల్ల లాభంపొందేది ఆఫ్రేషియా రాజ్యాలైనప్పుడు వాటి ప్రయత్నాన్ని రష్యా ప్రతిఘటించడం, జాతివిద్వేషంతో ఆఫ్రేషియారాజ్యాల ప్రయత్నాన్ని రష్యా ప్రతిఘటిస్తోందని చైనా ప్రచారంచేయడానికి అవకాశం కల్పించినట్లయింది. ఇక పాశ్చాత్యుల వాదమేమిటో వాళ్లకే తెలియాలి. కొందరు మండలి సభ్యత్వాన్ని 15 కు గాక 13 కు, ఆర్థిక సామాజిక మండలి సభ్యత్వాన్ని 27 కు గాక 21 కి మాత్రం పెంచాలన్నారు. తీర్మానంలో పేర్కొన్న ప్రకారం పెంచితే ప్రమాదమేమిటో చెప్పలేదు; మరి కొందరు ఈసమస్యను వచ్చేఏటికి వాయిదా వేయాలన్నారు. ఈలోగా వచ్చే మార్పేమిటో తెలియదు. అసలు రహస్యం సమితికి చెందిన ప్రధానసంస్థలలో ఆఫ్రేషియా రాజ్యాలకు ఎక్కువ సభ్యత్వం లభించడం పాశ్చాత్య దేశాలకు ఇష్టంలేదు; సమితి తమ సొంత సంస్థఅని, ప్రణాళికను సవరించాలనడంలో తమకుతప్ప మరెవరికీ హక్కులేదని ఒక అహంభావంతో ఉన్నట్లు కన్పిస్తోంది. ఈ ధోరణి సమితి ఆశయాలకు లక్ష్యాలకు విరుద్ధం. ఆనాటి కానాడు సభ్యత్వరాజ్యాల సంఖ్య పెరుగుతూ సమితి ప్రాతినిధ్య స్వరూపంలో వస్తున్న మార్పును బట్టి పాశ్చాత్యదేశాలు తమ వైఖరి మార్చుకోవాలే గాని అధిక సంఖ్యాకరాజ్యాల అభీష్టాన్ని కాదని, ఎన్నాళ్ళయినా సమితిపై ఏలుబడి సాగించగల మనుకుంటే అది వట్టి భ్రమ.

చైనా దురాక్రమణ విధానాలు మారకపోతే..

—స్టీవెన్‌సన్ హెచ్చరిక

నమితి కార్యాలయం. డిసెంబర్ 18: పెకింగ్ తన దురాక్రమణ విధానాలను, జిత్తులమారి విధానాలను మార్చుకుంటేనే తప్ప అమెరికా, పెకింగ్ సంబంధాలు, సమితి - పెకింగ్ సంబంధాలు బాగుపడవని సమితిలోని అమెరికా ముఖ్య ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ నేడు పత్రికాగోష్ఠిలో విశదంచేశారు.

పెకింగ్ ప్రభుత్వంయొక్క నమ్మకతను అమెరికా గుర్తించిందని, పెకింగ్‌తో సంబంధాలను అభివృద్ధిపరచుకోటానికి అమెరికా సదా ప్రయత్నిస్తూవుంటుందని క్రింటిటా వారం అమెరికా విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీ రోజర్ హిల్స్‌మన్ అన్నారు. ఆ విషయమై పత్రికాప్రతినిధులుచేసిన అనేక ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ స్టీవెన్‌సన్ పైవిధంగా అన్నారు.

భారత్—చైనా వివాదాన్ని గురించి అమెరికా ఆందోళనపడుతున్నదా అనే ప్రశ్నకు జవాబిస్తూ ఆయన ప్రపంచంలో యుద్ధప్రమాదము, ఉద్రిక్తతలు ఏ ప్రాంతంలో ఉన్నా ఆందోళన చెందుతున్నామని, ఢిల్లీ, పెకింగ్ వివాదం అంతర్జాతీయ శాంతిభద్రతలకు, భారత ప్రాదేశిక సమగ్రతకు ప్రమాదకరంగా ఉన్నందున సహజంగా తాము ఆందోళనపడుతున్నామని చెప్పారు.

వేరొక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన కమ్యూనిస్టు చైనా ఇంకా తైవాన్ తనదే అనుకుంటున్నదని, దూరతీర ద్వీపాలపై దాడి చేస్తూనే ఉన్నదని చెప్పారు. సమితి సభ్యత్వానికి సంబంధించిన రెండు చైనాల సిద్ధాంతాన్ని అమెరికా గుర్తించలేదని, పెకింగ్ తన దురాక్రమణ విధానాన్ని కొనసాగిస్తూ ఉన్నంతవరకు చైనాకు సంబంధించిన అమెరికా విధానాలు ఎంతమాత్రం మారవని ఆయన తెల్పారు.

పెకింగ్ ప్రభుత్వం నమ్మకత యథార్థ విషయమని, దానిని 'పెక్కు సంవత్సరాలుగా మనమంతా గుర్తిస్తూనే వున్నామని ఆయన అన్నారు. ఈ విషయమై ఇంతకన్నా వివరించి చెప్పజాలమని చెప్పారు.

ఏ. ఎఫ్. పి. విలేఖరి ఇంకా యిలా వ్రాస్తున్నారు:

నిన్న ముగిసిన సమితి సర్వసభ్య సమావేశాలకు 18 వ వార్షిక సమావేశం కృషిని సమీక్షిస్తూ శ్రీ స్టీవెన్‌సన్ ప్రత్యేకమైన నిరాయుధీకరణ ఒప్పందాన్ని సాధించటానికి తీసుకోవలసిన తదుపరి చర్యగా అణిస్మిగదాడిని ప్రమాదాన్ని నిరోధించే చర్యలు, ముఖ్యంగా శాశ్వత పరిశీలక స్థావరాలను నిర్మించటంవంటి చర్యలకు సంబంధించిన ఒప్పందాలకై పరిశీలన చేయాలని తెల్పారు.

దక్షిణాఫ్రికా జాతివివక్షణ విధానానికి విరుద్ధంగా భద్రతామండలి ఏకగ్రీవంగా వోటుచేసింది. ఇందులో ప్రతిబింబిస్తున్న ప్రజల ఏకగ్రీవాభిప్రాయాన్ని దక్షిణాఫ్రికా ప్రభుత్వం గుర్తించగలదనే ఆశను శ్రీ స్టీవెన్‌సన్ ప్రకటించారు.

ఈ విషయాలలో ఆఫ్రికన్లు చాలా బాధ్యతలతో వ్యవహరించారని, పోర్చుగల్ ఆఫ్రికన్‌వారు సక్రమం స్వయం నిర్ణయాధికారపు హక్కును సాధించి పెట్టటానికి సంప్రదింపులు ఉద్దేశమార్గాలని భద్రతామండలి గుర్తించిందని ఆయన తెల్పారు.

సమితికి ఆయన తమ ప్రభుత్వంయొక్క సహకారాన్ని పునరుద్ఘాటిస్తూ ప్రచ్ఛన్న యుద్ధాన్ని అంతమొందించటానికి అమెరికా తీవ్రంగా కాంక్షిస్తున్నదని నొక్కి వక్కాణించారు.

కాంగో, మధ్యప్రాచ్యం, యెమెన్, కాశ్మీరు కొరియాల్లో సమితి చేపట్టిన శాంతిస్థాపక కార్యకలాపాలను ఆయన సమర్థించారు. కాంగో మధ్యప్రాచ్యాలలోని సమితి కార్యకలాపాలు ప్రయత్నాలలో రష్యా తన వాటాను చెల్లించటానికి సమ్మతించగలదని ఆశిస్తున్నామన్నారు.

కృశ్చేవ్-జాన్సన్ సంబంధాలు

డీన్‌రస్క్ వివరణ

వాషింగ్టన్, డిసెంబరు 18 పూర్వం శ్రీ కృశ్చేవ్—కే. శ. శ్రీ కెనెడిలమధ్య ఎటువంటి సంబంధాలు వుండేవో అటువంటి సంబంధాలే శ్రీ జాన్‌సన్, శ్రీ కృశ్చేవ్‌మధ్య గూడా కొనసాగగలవని తాను విశ్వసిస్తున్నట్లు అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ నేడు ఒక గోష్ఠిలో నిజం చేశారు.

ఈ సంబంధాలను నిలుకోడానికి వారు అన్నివిధాలుగాను ప్రయత్నం చేస్తారని, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, సాధించవలసిన సహయాలు పరిపాలించవలసిన బాధ్యతలు అటువంటివి గనుక ఈ సంబంధాలను ఎగరుపాడుచేసుకోవడం ఎవరికీ మంచిదికాదనిగూడా శ్రీ డీన్‌రస్క్ అన్నారు.

బ్రిటిష్ ప్రధానికి నెహ్రూ ఉత్తరం

డా॥ మెహతా వెల్లడి: కొత్త హైకమిషనర్‌కు స్వాగతం

లండన్, డిసెంబర్ 18: భారత ప్రధాని శ్రీ నెహ్రూ బ్రిటిష్ ప్రధానికి సర్ అలెక్ డగ్లస్ హోంకు ఒక ఉత్తరాన్ని పంపారని దాన్నితాను వెంటనిట్టుకు వచ్చానని ఇక్కడ భారత హైకమిషనర్‌గా నియమించబడిన డా॥ జీవరాజ్ మెహతా నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వెల్లడి చేశారు.

ఆ ఉత్తరంలో ఈ ఉభయదేశాల మధ్య సమస్యల్ని గూర్చి స్నేహాన్ని గూర్చి వున్నదని గూడా శ్రీ డా. మెహతా తెలియజేశారు.

డా॥ మెహతా తమ భార్య శ్రీమతి హంసా మెహతాతో సహా నేడు ఇచ్చటికి చేరుకున్నారు. విమానాశ్రయంలో వారికి తాత్కాలిక హైకమిషనర్ శ్రీ కేవల్‌సింగ్, ఆయన భార్య బ్రిటిష్ కామన్‌వెల్త్ శాఖ ఉద్యోగులు, భారత హైకమిషన్ ఉద్యోగులు స్వాగతం ఇచ్చారు. కొత్త హైకమిషనర్‌కు స్వాగతం ఇవ్వడానికి లండన్‌లో వుంటున్న భారతీయులు గూడా చాలామంది విమానాశ్రయానికి వచ్చారు.

ఈ సందర్భంలో తన్ను కలుసుకున్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, బ్రిటన్‌కు వలసవచ్చిన భారతీయుల సమస్యలను, చదువుకోడానికి వచ్చిన భారత విద్యార్థుల సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించవలసి వున్నదని డా. మెహతా అన్నారు.

సింహళ ప్రభుత్వంచే దినపత్రిక నిర్వహణ

కొంబో, డిసెంబర్ 19: ప్రస్తుతం "శ్రీలంక" అన్న పేరుతో నడపబడుతున్న వారపత్రికను దినపత్రికగా నడపడానికి సింహళ ప్రభుత్వం నిశ్చయించింది.

మోసంతో డబ్బు మార్పు

లండన్‌లో ఒక భారతీయుని నిర్బంధం

లండన్, డిసంబరు 18: మోసంతో 7 లక్షల 50 వేల పౌండు స్టెర్లింగులు (రు. 1 కోటి) మార్చివేసినట్లు 21 అరోపణలపై శివకుమార్ కపూర్ అనే ఒక భారతీయుణ్ణి నేడు రిమాండుపై నిర్బంధంలో వుంచారు.

ఇతను కానోక నేయాకులోటల యజమాని అయినట్లు చెలామణీ అవుతున్నాడు.

బెయిలుపీద ఇతణ్ణి విడుదల చేయడానికి పోలీసులు అభ్యంతరం చెప్పారు. అలనిమీద వున్న అరోపణలు చాలా తీవ్రమైనవని వారు అన్నారు.

'పాస్‌పోర్ట్' లేకుండా కపూర్ బ్రిటన్‌లో వుంటున్నాడని, పాస్‌పోర్ట్ లేకుండానే గత శనివారం ఇతను మారుపేరుతో బ్రిటన్ చేరుకున్నాడని చీఫ్ డిటెక్టివ్-ఇన్‌స్పెక్టర్ హెరాల్డ్ బ్రోర్టర్ అన్నారు.

శివకుమార్ కపూర్ ఈ అరోపణలను అన్నింటిని తిరస్కరించాడు.

ఇతనినిగూర్చి అమెరికా భారత్ స్విట్జర్లాండ్ పోలీసుల హెచ్చరికలు అందినాయాని న్యాయవాది అడగ్గా, స్విట్జర్‌లాండ్ హెచ్చరికను పురస్కరించుకొనే తాను ఈ పరిశోధనకు దిగానని ఇన్‌స్పెక్టర్ హోల్డర్ చెప్పారు.

న్యాయవాది ఇంకా ఇట్లా తెలియజేశారు: "కపూర్‌కు భార్య, ఇద్దరు సంతానంవున్నారు. వారు దక్షిణ ఇంగ్లండులో నివశిస్తున్నారు. బెయిలుపై అతని విడుదలకు ధరావతులు కట్టడానికి అర్థులు వేరువేరు వ్యక్తులు సిద్ధంగా వున్నారు.

శివకుమార్ కపూర్‌ను డిసంబరు 26 దాకా 'కస్టడీ'లో వుంచవలసిందని మేజస్ట్రేటు ఉత్తరువు చేశారు.

వారంటులేకుండా బి.పి. మౌర్యా అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబరు 18: లోక్‌సభ సభ్యుడు శ్రీ బి. పి. మౌర్యాను (రిపబ్లికన్) గతవారంలో వారంట్ లేకుండా అరెస్టుచేయటం జరిగిందని ఈవేళ రాజ్యసభలో శ్రీ పి ఎన్. కురీల్ (సోషలిస్టు – ఉత్తర ప్రదేశ్) అరోపించారు.

(అల్లాబాద్ మేజస్ట్రేట్ జారీచేసిన వారంట్ ఆధారంగా శ్రీ మౌర్యాను ఇక్కడ అరెస్టుచేయటం జరిగిందని దేశీయ వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ ఆర్. ఎం. హజార్నవీస్ గత శుక్రవారంనాడు సభవారికి చెప్పారు.)

తమను వారంటులేకుండాను, కారణాలు చెప్పకుండాను అరెస్టు చేసినట్లు శ్రీ మౌర్యా జైలునుంచి తమకొక లేఖవ్రాశారని శ్రీ కురీల్ నేడు చెప్పారు. అంతేకాక తమకు చలికి కట్టుకునేందుకు అవసరమైన దుస్తులు, పళ్ళు, నూనెగాని, తాముకోరిన పుస్తకాలుగాని ఇవ్వలేదనికూడా శ్రీ మౌర్యా ఫిర్యాదుచేశారు అయన చెప్పారు,

ఇది పార్లమెంటు సభ్యుల హక్కులకు సంబంధించిన విషయమనీ, లేఖగా త్రోసిపుచ్చే వీలులేదనీ శ్రీ కురీల్ వాదించారు.

శ్రీ మౌర్యా వ్రాసిన లేఖను సభవారి ముందు ఉంచ నవసరంలేదనీ, ఈ విషయాన్ని సభవారిదృష్టికి తీసుకురావటం జరిగిందనబట్టి ప్రభుత్వం చర్య తీసుకోగలదనీ సభాధ్యక్షుడు డా. జకీర్‌హుస్సేన్ శ్రీ కురీల్‌కు చెప్పారు,

అదనపు శిస్తు భా॥ 20. 1963

రు. 8 కోట్లని అంచనా

రైతాంగం ఆర్థిక పరిస్థితులను ప్రభుత్వం గమనించడంలేదు. అదనపు భారాన్ని మోయగలరా లేదా అనే విషయాన్ని పరిశీలించకుండా భూమి శిస్తులను విపరీతంగా పెంచడం జరిగింది.

1954 నుంచి వరుసగా భూమి శిస్తు నీటి తీరువాలు పెంచారు. 1956—57 లో భూమి శిస్తు ద్వారా ప్రభుత్వానికి వచ్చింది 752 లక్షలు కాగా 1961—62 సంవత్సరానికి అది 11 కోట్ల 39 లక్షలకు, 1963—64 నాటికి 17 కోట్ల 68 లక్షలకు పెరిగింది.

1961—62 నాటికి భూమి శిస్తు మూడేళ్ళకి 75 వంతులు పెరిగింది. అదనపు శిస్తు చట్టం ద్వారా ఈ పెరిగిన శిస్తు రాదనపు రెట్టింపు అయింది. ఈ విషయం [illegible] ప్రభుత్వ లెక్కలను పరిశీలిస్తే స్పష్టమవుతుంది. వివిధ సంవత్సరాలలో ప్రభుత్వం రెవిన్యూ డిమాండు, సమగ్రాలు ఎలా ఉన్నాయో కింది పట్టికనుబట్టి తెలుసుకోవచ్చు:—

ఫసలీ	రెవిన్యూ డిమాండు (లక్షలలో)	సమగ్రైన మొత్తం
1367	1677	1260
1368	1724	1204
1369	1821	1378
1370	1684	1125
1371	1890	1437
1372	2482	1693

1371 వ ఫసలీలో 18 కోట్ల 90 లక్షల రూపాయలు ఉన్న రెవిన్యూ డిమాండు 1372 ఫసలీలో అమాంతం 24 కోట్ల 92 లక్షలకు పెరిగింది. ఇది అదనపు శిస్తు చట్టం ఫలితం. రెవిన్యూ డిమాండు వివిధ జిల్లాలలో ఎలా ఉన్నదీ కింది పట్టికనుబట్టి తెలుసుకోవచ్చు:—

జిల్లా	1371 వ ఫసలీలో భూమిశిస్తు డిమాండు	1372 వ ఫసలీలో భూమి శిస్తు డిమాండు
అదిలాబాదు	10848446	13827043
హైదరాబాదు	9246023	9432450
కరీంనగర్	7226738	7549231
ఖమ్మం	5593806	8693116
మహబూబ్‌నగర్	8014830	7761335
మెదక్	8061585	7953302
నల్గొండ	7324770	7875214
నిజామాబాదు	9344115	9597387
వరంగల్	6829838	6441813
శ్రీకాకుళం	9318605	12977712
విశాఖపట్నం	10514787	11734981
తూర్పు గోదావరి	19119711	27413117
పశ్చిమ గోదావరి	16577854	26534085
కృష్ణా	18411687	25397729
గుంటూరు	21694180	28966399
నెల్లూరు	14616899	15101800
చిత్తూరు	6305444	8694453
కడప	5213106	9248199
అనంతపురం	5930284	10184755
కర్నూలు	11762084	16662067
	204574752	262166214

ఈ అంకెలలో భూమిశిస్తుతో పాటు మెట్ట భూములగానే పెన్నులు వగైరాలు ఉన్నాయనుకుంటే జలాదరాలకింద పరిగణించి అదనపు శిస్తు చట్టానికి ముందు, తరువాత ప్రత్యేకం పనులు ఆ సర్వార రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో పల్లపు ఆంధ్రప్రాంతంలో దాదాపు 16 శిస్తు మెట్ట శిస్తులు మొత్తంలో పట్టిన పెరుగుదల ఉంది. వీటిలో వివిధ రీతుల గుదల కింది పట్టిక ద్వారా తెలుసుకోవచ్చు:— ఈ ప్రభుత్వం చేరే జ. వో. మ

జిల్లా	అదనపు శిస్తు చట్టానికి ముందు పల్లపు శిస్తు మెట్ట శిస్తుల మొత్తం	అదనపు శిస్తు చట్టం అమలులో	పెరుగుదల
శ్రీకాకుళం	4409739	8528731	4118972
విశాఖపట్నం	3242060	5449293	2207233
తూర్పు గోదావరి	6362706	11522784	5160080
పశ్చిమ గోదావరి	7288355	12035740	4747386
కృష్ణా	6370347	12067080	5696732
గుంటూరు	7991178	13860261	5869083
నెల్లూరు	4874699	8348608	3473909
కడప	2097337	3537231	1439894
కర్నూలు	4353864	7737700	3383836
అనంతపురం	2274955	4411840	1136885
చిత్తూరు	2476205	4310237	1834032
అదిలాబాదు	1774375	3307077	1532702
నిజామాబాదు	4492650	7042937	2550287
మెదక్	4072171	6129724	2057553
నల్గొండ	3794439	5936681	2142442
కరీంనగర్	4246064	6564224	2318160
మహబూబ్‌నగర్	3983877	6443641	2459764
ఖమ్మం	2685791	4020952	1335163
వరంగల్	3769260	5790542	2021282
హైదరాబాదు	2110949	2610194	599245
	82671030	139755670	57186652

ఈ పట్టికనుబట్టి అదనపు శిస్తు చట్టం చిందు. దీని ఫలితంగా పెరిగిన మొత్తం ఈ వల్ల వివిధ జిల్లాలలో 572 లక్షల రూపాయల వరకు శిస్తు పెరిగినట్టు కనిపిస్తున్నది. కలుపుకుంటే, అయితే ఇది మొత్తం పెరుగుదల కాదు. భారం ఎనిమిది కోట్లకు పైగానే ఉంటుంది.

—వై. వి. కృష్ణారావు]

జిల్లా	అదనపు శిస్తు చట్టానికి ముందు పల్లపు శిస్తు మెట్ట శిస్తుల మొత్తం	అదనపు శిస్తు చట్టం అమలులో	పెరుగుదల
శ్రీకాకుళం	4409739	8528731	4118972
విశాఖపట్నం	3242060	5449293	2207233
తూర్పు గోదావరి	6362706	11522784	5160080
పశ్చిమ గోదావరి	7288355	12035740	4747386
కృష్ణా	6370347	12067080	5696732
గుంటూరు	7991178	13860261	5869083
నెల్లూరు	4874699	8348608	3473909
కడప	2097337	3537231	1439894
కర్నూలు	4353864	7737700	3383836
అనంతపురం	2274955	4411840	1136885
చిత్తూరు	2476205	4310237	1834032
అదిలాబాదు	1774375	3307077	1532702
నిజామాబాదు	4492650	7042937	2550287
మెదక్	4072171	6129724	2057553
నల్గొండ	3794439	5936681	2142442
కరీంనగర్	4246064	6564224	2318160
మహబూబ్‌నగర్	3983877	6443641	2459764
ఖమ్మం	2685791	4020952	1335163
వరంగల్	3769260	5790542	2021282
హైదరాబాదు	2110949	2610194	599245
	82671030	139755670	57186652

జిల్లా	1371 వ ఫసలీలో భూమిశిస్తు డిమాండు	1372 వ ఫసలీలో భూమి శిస్తు డిమాండు
అదిలాబాదు	10848446	13827043
హైదరాబాదు	9246023	9432450
కరీంనగర్	7226738	7549231
ఖమ్మం	5593806	8693116
మహబూబ్‌నగర్	8014830	7761335
మెదక్	8061585	7953302
నల్గొండ	7324770	7875214
నిజామాబాదు	9344115	9597387
వరంగల్	6829838	6441813
శ్రీకాకుళం	9318605	12977712
విశాఖపట్నం	10514787	11734981
తూర్పు గోదావరి	19119711	27413117
పశ్చిమ గోదావరి	16577854	26534085
కృష్ణా	18411687	25397729
గుంటూరు	21694180	28966399
నెల్లూరు	14616899	15101800
చిత్తూరు	6305444	8694453
కడప	5213106	9248199
అనంతపురం	5930284	10184755
కర్నూలు	11762084	16662067
	204574752	262166214

పంటలకు భీమా

హైదరాబాద్, డిసెంబర్ 17: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఏర్పాటుచేసిన పంటల భీమాసంఘం తమ నివేదిక ముసాయిదాను యారుచేసినట్లు తెలిసింది. ఈ నివేదికను తిక ముగిసినతరువాత ఇతరరాష్ట్రాలు పంపిన ఇట్లాంటి నివేదికలతోపాటు పరిశీలించే నిమిత్తము కేంద్రప్రభుత్వానికి పంపబడుతుంది.

పైర్లు విఫలమైనప్పుడు, పన్నుముకలిగినప్పుడు నిర్బంధభీమాకు సంఘం సమర్థంగా వున్నట్లు తెలుస్తున్నది.

కొన్ని నిర్దిష్ట జిల్లాలలో ప్రయోగాత్మకముగా పంటల భీమా పథకమును అమలు జరపాలని ముసాయిదా నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. ఇందునిమిత్తము పంటల భీమా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని మొట్టమొదట కొన్ని సంవత్సరాలు ఈ పథకమునకు సహాయం చేయాలని కూడా సూచించారట.

రిమ్యూనరేటివ్ సభ్యుడు శ్రీ యం. టి. రాజ అధ్యక్షులుగావున్న ఈసంఘంలో రిమ్యూనరేటివ్, వ్యవసాయ కార్యదర్శి, వ్యవసాయ కార్యదర్శి కూడా సభ్యులుగా వున్నారు.

దస్తావేజుల లేఖర్లు

ఆర్యా, శ్రీ ఎ. కొండలరావుగారు 16—10—63 వ తేదీ పత్రికలో దస్తావేజుల లేఖరులను గురించి వ్రాసిన లేఖలో ప్రభుత్వం ఈ క్రింది వివరణలను ఇందు మూలంగా ప్రకటిస్తున్నది.

"రిజిస్ట్రేషను నిబంధన 200 ప్రకారం లైసెన్సులేని లేఖరులు వ్రాసిన పత్రాన్ని రిజిస్టరుచేయడానికిగాను, ప్రతి పత్రానికీ రూ. 20 లు చొప్పున అదనపు ఫీజు తీసుకుంటారు. ఈ పద్ధతిని అంచెవారీ పద్ధతిని తగినంతమంది లైసెన్సుపొందిన లేఖరులు లేని సబ్—జిల్లాలలో ప్రవేశపెట్టదలచారు. ఇలాకాకపోతే లైసెన్సులు పొందిన లేఖరులు లేని సబ్జిల్లాల్ని ఈ ప్రాంతాల పార్టీలు పొందవలసివస్తుంది.

కేవలం అయిదేళ్ల సర్వీసు అనుభవాన్నిబట్టి లేఖరులకు లైసెన్సులు ఇస్తారని చెప్పడం సరికాదు. వీరిదృష్టితను తెలుసుకున్న సబ్—రిజిస్ట్రార్లు, సబ్‌రిజిస్ట్రార్లలభిప్రాయాలనుకూడా గ్రహించడం జరుగుతుంది. అయిదేళ్ల అనుభవం లేకపోయినా, దక్షత కలిగినవారి పంచలో ఈ నిబంధనను సవరించి లైసెన్సు ఇచ్చే అధికారం రిజిస్ట్రేషన్—ఇన్‌స్పెక్టరు జనరల్ (హైదరాబాదు)కు ఉంది. ఇక లాయర్లు రిటైర్ — అయిన సబ్—రిజిస్ట్రార్లలో స్థిరంగా ఉన్నవారే లైసెన్సులు పొందగలరు. వీరులు తప్పనిసరిగా రిజిస్ట్రారు లభీసుముందు చెల్లుకింద కూర్చొనవలసిన అవసరం లేదు. లాయర్లు, రిటైర్డు సబ్—రిజిస్ట్రార్లు లైసెన్సులు పొందిన వందల్లాలు ఉన్నాయి. లేఖరులు లైసెన్సులు పొందడానికి పెట్టే పరీక్షలకు వున్నకాల నిర్ణయం, పరీక్షల నిర్వహణకు సంబంధించిన ప్రాథమిక విధానాలు తుది రూపమివ్వడం జరుగుతున్నది.

లేఖరులు రిజిస్టర్లు, రసీదుల పుస్తకాలు సిద్ధంచేసుకుంటే రిజిస్ట్రేషన్ శాఖకు పత్రాల ఆమోదీయడానికి వచ్చే ఫీజు పోగలదని చెప్పడంకూడా సరికాదు. కారణం ఏ రివ్యూగల సమాచారం అధికారపూర్వకమైనది కాకపోవడం. అదీకాక వీరి రిజిస్టర్లు, రసీదుల పుస్తకాలు పంచవర్షాలతాన లైసెన్సులు ఇచ్చే అధికారులకు అప్పగించవలసి ఉంటుందికూడా.

మెట్టజిల్లాల లేఖరులు నిర్ణీతమైన రేట్లు కాదని, హెచ్చుగా వసూలు చేస్తే వారి మీద తగినచర్య తీసుకోవచ్చు.

ఈ ఏర్పాటును లేఖరుల పరీక్షలు జరిగే వరకు నిలిపిఉంచవలసిన అవసరంలేదు. ఎందుచేతనంటే అర్హులైనవార

భారతరక్షణ సమస్యలు వాస్తవమైనవి'

జనవరి 26 ప్రకటన: సప్తమ సంచారంపై వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 19:

[illegible] నాయకులతోనూ, సైనికాధికారులతోనూ, [illegible] సమస్యలు' గురించి తాను 'అరమాన్' లేకుండా, [illegible] జరిపిన సంభాషణల 'ఈ దేశపు సమస్య' [illegible] తాను బాగా అనుగుణమైనదని అయిందని అమెరికా [illegible] మాస్కో నైట్ టియుల్ [illegible] అన్నాడు.

ఇప్పుడిక [illegible] తెలుసు కావేమిటనగా, [illegible] సంప్రతించేటప్పుడే [illegible] కూడా అయిన [illegible] సైనిక [illegible] సైనికావసరాలపై జరిగిన [illegible] వెల్లడించ జాలనన్నారు.

ఈ రకమైన [illegible] కంటే గట్టిగా [illegible] అవసరాలను ఒకటిగా తీసుకొంటూనే మరొక వైపు ప్రధాన ఆర్థిక కార్యక్రమాన్ని కొనసాగించాలన్న భారతప్రభుత్వ [illegible] మనీ, అందుకు ఎంతో నిబద్ధతనూ, నిష్ఠయ అవసరమనీ, ఆర్థిక అవసరాలను పట్టించుకోకుండా రక్షణ కార్యక్రమం కొనసాగించుకు పోవాలనేభారణి ఎక్కడా తమకు కనిపించలేదని కూడా జనరల్ టెయిలర్ అన్నారు.

జనరల్ టెయిలర్‌కు వదనాలారాదివరి జనరల్ వౌదరీ, అమెరికా రాయబారి డెవ్లిన్‌జాల్స్ విడ్కోలు చెప్పారు. జనరల్ టెయిలర్ పాకిస్తాన్‌లో రెండురోజులు గడిపి, వాషింగ్టన్ వెళ్తారు.

సప్తమ నౌకాదళ సంచారంపై వివరణ

అమెరికా నవ్తమనౌకాదళం తాలూకు ఒక విమానవాహకనౌక, రెండుమూడు డిస్ట్రాయర్లు, ఒక నూనెపడ్డ హిందూమహాసముద్రంలో సంచరించాలని తాము వాషింగ్టన్‌లో బయలుదేరేముందు వున్న ఉద్దేశమని జనరల్ టెయిలర్ అన్నారు.

అయితే అందుకు సంబంధించిన వివరాలన్నీ ఇంకా నిర్ణయంకాలేదనీ, ఇది ఇంకా 'ఉద్దేశం' గానే వున్నదనీ దానిపై ఆలోచన జరుగుతున్నదనీ ఆయన అన్నారు.

ఈ ప్రాంతంలో రేవుసౌకర్యాల గురించి ఆయా ప్రభుత్వాలతో చర్చించారా అని అడగ్గా, మహాసముద్రంలో వాటికి రేవు సౌకర్యాలేమీ అవసరం లేదన్నారు. అవి పిడిగా వుంటాయి. ఏ రేవులోకి అయినా వెళ్ళదలిస్తే అప్పుడు అందుకు సంబంధించిన ప్రభుత్వానికి తెలియజేస్తాయి.

ఆఫ్రికాలో ఏదైనా రేవుకు అని వెడలయని మీరు శ్రీ నెహ్రూకు చెప్పారా అని అడగగా, 'ఫలానా రేవులు' అని తామెన్నడూ ఉదహరించలేదని జనరల్ టేలర్ అన్నారు.

'మహాసముద్రంలో నౌకలు వుండటానికి ఆ ప్రాంతపు ప్రభుత్వాలతో సంప్రతించటం అవసరమా అని ఒక విలేకరి ప్రశ్నించాడు.

'ఈదేశంలో పత్రికలు ఈ విషయంఅంతా కర్చించుకుంటూవుండటం చూశాను. అందుచేత మేము ప్రధానమంత్రితో ఆవిషయం ప్రస్తావించాను' అని జనరల్ టేలర్ జవాబుచెప్పారు.

ప్రొబేషన్ కాలంలో ఉద్యోగి తొలగింపు

సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, డిసెంబర్ 18: ప్రొబేషన్ మీద నియమించబడిన ఉద్యోగిని ఆ ప్రొబేషన్ కాలం ముగియకముందు ఉద్యోగంనుంచి తొలగించేహక్కు యజమానికి లేదని సుప్రీంకోర్టు నేడు ఒకకేసులో తీర్పు ఇచ్చింది.

ప్రొబేషన్‌కాలం ముగియటంతోటే ఉద్యోగం ముగిసినట్లవుతుందనీ, అందుచేత ప్రొబేషనుమీదవున్న వానిని తృప్తికరంగా లేనిపక్షాన ప్రొబేషనుకాలం ముగియకముందుకూడా అతనిని తొలగించేహక్కు యజమానికి కలదనీ చేయబడిన వాదనను కోర్టువారు తిరస్కరించారు.

ప్రొబేషను నిర్ణీతకాలం దాటిపోయిన మీదట యజమాని ఉద్యోగిని తొలగించకపోతే, భావ పరుస్తూగానీ ఉత్తరువులు జారీచేయకపోతే, అటు పైనకూడా అతడ్ని ప్రొబేషనుమీదేవున్నట్లు లెక్క అని కోర్టువారు న్యాయపరంగల స్థితిని స్పష్టంచేశారు.

మదురైలో 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో ప్రొబేషనుమీద చీఫ్ సబ్ ఎడిటరుగా వుండిన శ్రీ బ్రియాన్ జాబ్‌కూ, ఆ పత్రికా యజమానులైన ఎక్స్‌ప్రెస్ న్యూస్‌పేపర్స్ కంపెనీకి వచ్చిన తగాదాలో, కంపెనీ ఆప్పీలును కొట్టివేస్తూ కోర్టువారు ఈ నిర్ణయం చేశారు.

పాటిన్, డిసెంబర్ 18: అమెరికా రక్షణ మంత్రి శ్రీ రాబర్ట్ మెక్‌నమారా తన సహచరులతోగూడా హెలికాప్టర్లలో విమానంలో పోతూవుండగా, ఆ విమానం చెట్లపైగా ప్రమాదం జరిగినంతపనయింది గాని, అలాంటి, అలాంటి సహచరులు ఆ గండాన్ని తప్పించుకున్నారు.

డాక్టర్ పృథ్వి చేయండి!

విశాఖపట్నంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిష్టరు పొందిన డాక్టర్గా మారండి. ప్రాస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

నదీజలాల సమస్య

త్వరలో డా. రావుతో నిజలింగప్ప చర్చలు

బెంగుళూరు, డిసెంబరు 18: మైసూరు ప్రభుత్వం కృష్ణానదీ జలాలు పునఃపంపిణీ కావాలని కోరుతున్న విషయమై త్వరలో కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుతో సంప్రదించనున్నట్టు నేడు రాష్ట్రావరణ పరిషత్తులో ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప చెప్పడిచేశారు.

నదీమండలుల ఏర్పాటు నీయకానిదని ఇటీవల డాక్టర్ రావు చేసిన ప్రకటనను గూర్చి ఒకరు వేసిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ విషయం చెప్పారు.

నదీ మండలి ఏర్పాటైనా, కాకపోయినా నదీ జలాల కేటాయింపు సమస్య సత్వరం పరిష్కారం కావాలని శ్రీ నిజలింగప్ప అన్నారు. నదీ జలాల కేటాయింపుకు ఒక సంస్థ అవ్వక ఉండాలని, దానిని నదీమండలి అని పిలిచినా సరే లేక మరొకపేరుతో పిలిపించినా సరేనని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రితో సంప్రతించి రాష్ట్రానికి తనవంతు జలాలు లభించేట్లు చూస్తానని ఆయన హామీయిచ్చారు.

మాస్కో, పెకింగ్ భక్తుల కొట్లాట

కొలంబో సంఘటనలో 12 మందికి గాయాలు

కొలంబో, డిసెంబరు 18: శ్రీలంక ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ వార్షిక మహాసభలో కమ్యూనిస్టులలో మాస్కో భక్తులైన వారికీ, పెకింగ్ భక్తులైన వారికీ నేడు కొట్లాట జరిగింది. 12 మంది గాయపడ్డారు, ఒక కారు ధ్వంసం అయింది.

గోవా మంత్రివర్గం

జాబితా గవర్నరుకు సమర్పణ

పాంబమ్ డిశంబర్ 18. మహారాష్ట్రవాది గోమంతక్ శాసనసభాపక్షనాయకుడు శ్రీ దయానంద్ బండోడ్కర్ నేడు గోవా మంత్రివర్గం తాలూకు ముగ్గురు పేర్లను లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎం. ఆర్. సచ్‌దేవ్‌కు సమర్పించారు.

అందులో ఒకటి శ్రీ బండోడ్కర్ పేరు. తక్కిన రెండుపేర్లు ఇవి: (1) శ్రీ టోనీ ఫెర్నాండెజ్; (2) విట్టల్ సుప్రాయ కర్మాలి. శుక్రవారంనాడు ఈ మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేస్తుంది.

భారత్-కెనడా ప్రభుత్వాలమధ్య పరమాణుశక్తి ఉత్పత్తిలో సహకారం, రాజస్థాన్‌లోని రాణాప్రతాప్ సాగర్‌వద్ద చిన్నతరహా పరమాణుకేంద్ర నిర్మాణంలో సహాయానికి సంబంధించిన రెండు ఒడంబడికలపై శనివారం 16 న ఢిల్లీలో సంతకాలు జరిగాయి. భారత పరమాణుశక్తిసంస్థ అధ్యక్షులు డాక్టర్ హెచ్. జె. భాభా, కెనడా కమిషనరుగా వచ్చిన శ్రీ జి. ఎల్. గ్రే మొదటి ఒడంబడికమీదను, కెనడా హైకమిషనర్ శ్రీ సి. ఎ. రోనింగ్, డాక్టర్ భాభా రెండవ ఒడంబడికమీదను సంతకాలుచేశారు. ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పాల్గొన్నారు.

నేరనిరోధక నిర్బంధ చట్టం పొడిగింపు

నందా బిల్లుపై ప్రతిపక్షాల విమర్శ

న్యూఢిల్లీ, డిశంబర్ 18: నేర నిరోధక నిర్బంధ ((డిటెంటివ్ డిటెన్షన్) చట్టాన్ని మరో మూడేళ్ళపాటు పొడిగించ గోరుతున్న జాతీయాంగమంత్రి శ్రీ జి. ఎల్. నందా బిల్లును నేడు లోక్‌సభలో తిరిగి చర్చ ప్రారంభమైనప్పుడు ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా సమర్థించారు.

బిల్లుపై చర్చ నేటితో పూర్తి కావలసింది. కాని చర్చకు కేటాయించిన వ్యవధిని పొడిగించారు. జాతీయాంగమంత్రి రేపు చర్చకు సమాధానమిస్తారు.

నేరస్థులను శిక్షించటానికి ఇప్పటికే చాలా శాసనాలు ఉన్నాయనే కారణంతో స్వతంత్ర పార్టీ, కమ్యూనిస్టు, జనసంఘ్, సోషలిస్టు పార్టీ ప్రతినిధులు బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు.

ప్రజాస్వామ్య సమాజ వ్యవస్థను రక్షించటానికి ఈ బిల్లు సాయపడుతుందనే జాతీయాంగమంత్రి వాదాన్ని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాం మనోహర్ లోహియా నవాలు చేశారు. గత 13 ఏళ్ళుగా ఈ చట్టాన్ని యిలా పొడిగిస్తూ రావటంచూస్తే దేశాన్ని పాలిస్తున్నపార్టీ అసమర్థత తేటతెల్లమవుతున్నదని శ్రీ ఫ్రాంక్ ఆంథనీ (ఇం) అన్నారు.

కాంగ్రెసు సభ్యులతోపాటు శ్రీ ఎం. ఎస్. అనే (ఇం), శ్రీ జైపాల్‌సింగ్ బిల్లులు సమర్థించారు.

తాత్కాలిక గవర్నరు పదవీ విరమణ

21 వ తేదీన రాజధానికి శ్రీ నగేష్ రాక

హైదరాబాద్, డిసెంబర్ 19: ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక గవర్నరు శ్రీ పి. చంద్రారెడ్డి రేపటివిరమణచేస్తారు. శాశ్వత గవర్నరు, జనరల్ ఎస్. యం. శ్రీ నగేష్ శంపులో వున్నందున గత నెల రోజులుగా శ్రీ చంద్రారెడ్డి రాష్ట్రానికి గవర్నరు పదవి నిర్వహిస్తున్నారు.

జనరల్ శ్రీ నగేష్ నేడు లండన్‌నుండి ఢిల్లీకి వచ్చారని ఇక్కడికి వగ్తమానము చేరింది. వారు ఎల్లుండి 21 వ తేదీన హైదరాబాద్‌కు వస్తారు.

రష్యన్ పోలీసులతో ఆఫ్రికన్ విద్యార్థుల ఘర్షణ

ఘనా విద్యార్థి మృతిపై అసమ్మతి ప్రదర్శనలు

మాస్కో, డిశంబరు 18: ఆఫ్రికన్ విద్యార్థులు, రష్యన్ పోలీసులు నుంచ్య నేడు దాహా బాహా పోరాటం జరిగింది. ఘనా విద్యార్థి మరణం సట్లు అనుమానాస్పదంగా క్రెమ్లిన్ వద్ద జరిగిన ప్రదర్శనలు ఇట్లా నలిగిపోయాయి.

గత శుక్రవారంనాడు రష్యాలో చదువుకుంటున్న ఘనాదేశపు విద్యార్థి నిగ్రహమైన పరిస్థితులలో కారిన్ అనేచోట మరణించాడు. అతనిని ఒక రష్యన్ కత్తితో చంపాడని ఈ విద్యార్థులు భావిస్తున్నారు. నేడు ఈ విద్యార్థులు విచార సూచకమైన నల్లని చొక్కాలు ధరించి క్రెమ్లిన్‌లోని శ్రీ క్రుశ్చేవ్ కార్యాలయం ముందు ప్రదర్శనలు చేశారు. ఘనా రాయబారి కార్యాలయం దగ్గరగూడా ఈ ప్రదర్శనలు జరిగాయి.

శుక్రవారంనాడు చనిపోయిన విద్యార్థి పేరు ఆపారిఅడ్డో అని కొందరు అంటున్నారు. అయితే అతను సహజ కారణాలవల్ల చనిపోయినట్లు శవపరీక్షవల్ల తేలిందని రష్యన్ అధికారులు ప్రకటించారు.

ఘనా రాయబారి నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతు మరణించిన విద్యార్థిని గూర్చి ఇట్లా తెలియజేశారు: "ఈ విద్యార్థి నాలుగు రోజుల క్రింపట మాస్కోకు వచ్చాడు, పోలీసులు చెబుతున్న దాన్నిబట్టి శుక్రవారం నాడు (డిశంబరు 13) అతనిశవం మాస్కో సమీపంలో ఒకరికి కన్పించింది. మాస్కో-కారిన్‌నోల్ మధ్య కన్పించింది. గురువారంనాడు అతను కారిన్‌కు బయలుదేరి పోతూవుండగా కొందరు చూశారు. అతణ్ణి ఎవరన్నా హత్య చేశారో ఏమో తెలియదు. కాని మాకుమాత్రం అతను చనిపోయినట్లు అధికారులు చెప్పారు. శవపరీక్ష వివరాలు దాని ఇంకా అందలేదు. ఈ విద్యార్థి ఒక రష్యన్ యువతిని ప్రేమిస్తున్నట్లుగూడా తెలుస్తున్నది.

ఉస్మానియా ఎం. బి. బి. ఎస్; బి. డి. ఎస్. పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, డిసెంబరు 18: 1963 నవంబరులో జరిగిన యం. బి.,బి. ఎస్ 1, 2, ఫైనల్, బి. డి. యస్ 1 2, 3 ఫైనలు పరీక్షలలో ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

యం. బి., బి. యస్ I

ప్యాసయినవారి నంబర్లు : 2 12 17 33 36 39 44 45 47 48 52 54 55 61 80 83 91 92 96 101 12 14 22 24 26 37 39 42 45 56 59 62.

ఈ క్రిందివారు పరీక్ష పూర్తి చేశారు : 1 3 5 నుంచి 7 13 నుంచి 16 21 25 నుంచి 31 34 35 37 40 నుంచి 43 51 53 56 59 63 నుంచి 67 72 నుంచి 78 85 88 95 97 103 07 నుంచి 09 13 16 నుంచి 21 28 30 నుంచి 34 43 51 నుంచి 54 58 61 65 నుంచి 68 71 72.

అనాటమీలో మాత్రం : 57 115 25 48 69.

జియాలజీలో మాత్రం : 9 నుంచి 11 18 32 46 50 58 60 71 87 89 99 100 02 04 05 11 23 38 46 50 60.

యం. బి., బి. యస్ II

ఈ క్రింది వారు ప్యాసయినారు : 178 79 84 96 202 12 23 33 35 37 43 నుంచి 45 50 నుంచి 53 55 58 59 62 నుంచి 64 66 75 76 80 81 85 86 87 (సోషల్ మెడిసిన్ బ్లిక్ హెల్త్‌లో ప్రతిభ) 289 టు 91.

ఈ క్రింది వారు పరీక్ష పూర్తిచేశారు : 174 నుంచి 77 81 85 90 91 98 99 203 నుంచి 06 19 20 24 25 27 నుంచి 30 32 40 48 49 61 68 72 73 83 88 93.

ఈ క్రిందివారు వారి నంబరుకు ఎదురుగా బ్రాకెట్లలో ఇచ్చిన సబ్జక్టులలో ప్యాసయినారు:

180 (2.)
182 (1, 2 మరియు 4.)
183 (1, 2 మరియు 4.)
187 (1, 2 మరియు 4.)
189 (2, 3 మరియు 4.)
193 (3)
194 (2, 3 మరియు 4.)
197 (3)
200 (2, 3 మరియు 4.)
201 (3 మరియు 4.)
208 (1, 2 మరియు 4.)
209 (2, 3 మరియు 4.)
211 (3 మరియు 4.)
212 (3 మరియు 4.)
214 (2 మరియు 3.)
215 (2 మరియు 3.)
216 (2, మరియు 3.)
217 (3 మరియు 4.)
218 (1, 2 మరియు 3.)
221 (3)
222 (2 మరియు 3.)
226 (4)
231 (4)
234 (1, 2 మరియు 4)
236 (1 మరియు 2.)
238 (2, 3 మరియు 4.)
241 (3)
246 (1 మరియు 3)
247 (1)
254 (1, 3 మరియు 4)
256 (2, 3 మరియు 4.)
257 (4)
265 (2)
237 (2, 3 మరియు 4.)
270 (1, 2 మరియు 4.)
271 (2)
274 (1, మరియు 2)
278 (1 మరియు 2)
279 (3 మరియు 4)
284 (2. 3 మరియు 4)
292 (1, 2 మరియు 3)
295 (2 మరియు 3)
296 (2, 3 మరియు 4)

గ్రూపు 1 మెటీరియా మెడికా, ఫార్మకాలజీ
గ్రూపు 2 పథాలజీ, బాక్టీరియాలజీ
గ్రూపు 3 ఫారెన్సిక్ మెడిసిన్
గ్రూపు 4 సోషల్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్.

యం. బి; బి. యస్ (ఫైనల్)

ఈ క్రిందివారు ప్యాసయినారు : 299 నుంచి 301 03 06 09 నుంచి 12 14 నుంచి 16 27 38 43 45 52 56 58 62 63 65 70 72 నుంచి 74 86 నుంచి 88 91 92.

ఈ క్రిందివారు పరీక్ష పూర్తి చేశారు. 297 98 313 17 నుంచి 20 22 నుంచి 26 33 34 51 53 55 60 61 64 66 67 78 79 82 నుంచి 85

ఈ క్రిందివారు వారి నంబరుకు ఎదురుగా బ్రాకెట్లలో ఇచ్చిన సబ్జక్టులలో ప్యాసయినారు.

302 (2, 3 మరియు 4)
304 (2 మరియు 3)
307 (1, 3 మరియు 4.)
308 (1, 3 మరియు4.)
321 (1, 3 మరియు 4.)
328 (1 మరియు 4)
329 (2 మరియు 4.)
330 (4.)
331 (1, 2 మరియు 4)
332 (1, 3 మరియు 4.)
336 (4)
337 (1 మరియు 3)
339 (3 మరియు 4)
341 (1, 2 మరియు 3.)
342 (1, 3 మరియు 4.)
344 (1)
347 (1, 2 మరియు 3)
348 (3)
349 (1 మరియు 3.)
350 (1, 2 మరియు 3.)
354 (2, 3 మరియు 4.)
357 (3)
355 (1, 3 మరియు 4.)
368 (1 మరియు 4)
369 (3)
371 (1)
376 (2, 3 మరియు 4)
377 (1 మరియు 3)
390 (1 మరియు 3)

గ్రూపు 1 మెడిసిన్
గ్రూపు 2 సర్జరీ.
గ్రూపు 3 మిడ్ వైఫరీ, గైనకాలజీ.
గ్రూపు 4 అప్తాల్మాలజీ.

బి. డి. యస్ I

ఈ క్రిందివారు ప్యాసయినారు : 2 నుంచి 7 9 నుంచి 11.

పరీక్ష పూర్తిచేసినవారు : 12 నుంచి 16.

అనాటమీలో మాత్రం ప్యాసయినవారు : 1 మాత్రం.

బి. డి. యస్ II

ప్యాసయినవారు : 17 21 2 26.

పూర్తిచేసినవారు : 29 నుంచి 32 35 నుంచి 41.

ఈ క్రిందివారు బ్రాకెట్లలో ఇచ్చిన సబ్జక్టులలో ప్యాసయినారు :

18 (2, 3, 4 మరియు 5)
20 (1, 3, 4 మరియు 5)
23 (1, 3, 4 మరియు 5.)
24 (3, 4, మరియు 5.)
25 (1, 2 మరియు 5.)
27 (4)
33 (2)
34 (2)
34 (2)

గ్రూపు 1 జనరల్, డెంటల్ ఫార్మకాలజీ.
గ్రూపు 2 జనరల్ పాథాలజీ వగైరా.
గ్రూపు 3 ఓరల్ అనాటమీ.
గ్రూపు 4 క్లినికల్ అనలేటికల్ డెంటల్ సర్జరీ వగైరా.
గ్రూపు 5 కాన్సర్వేటివ్ డెంటిస్ట్రీ వగైరా.

బి. డి. యస్ III

ప్యాసయినవారు : 42 43 47 48 50 నుంచి 52.

54 55 నంబర్ల అభ్యర్థులు పరీక్ష పూర్తి చేశారు.

ఈ క్రిందివారు బ్రాకెట్లలో ఇచ్చిన సబ్జక్టుల్లో ప్యాసయినారు.

45 (2, 3 మరియు 4.)
46 (4)
49 (1, 3 మరియు 4.)
53 (1)

గ్రూపు 1 మెడిసిన్.
గ్రూపు 2 సర్జరీ.
గ్రూపు 3 ఓరల్ పాథాలజీ బాక్టీరియాలజీ.
గ్రూపు 4 డెంటల్ జూరిస్ ప్రుడెన్సు

బి.డి.యస్ (ఫైనల్)

ప్యాసయినవారి నంబర్లు : 56 నుంచి 61.

62 నంబరుగల అభ్యర్థి పరీక్షను పూర్తి చేశారు.

ఉస్మానియా యం. డి., యం. ఎస్. పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, డిసెంబర్ 18: ఉస్మానియా విశ్వవిద్యాలయం 1963 నవంబరులో నిర్వహించిన యం.డి; యం.ఎస్; యం.ఎస్.సి; డి.జి.ఒ; డి.సి.హెచ్; డి.యల్.ఒ; డి.ఎ; డి.సి.సి. పరీక్షలలో ఉత్తీర్ణులైన వారి నంబర్లు :

యం.డి. జనరల్ మెడిసిన్

ఈ క్రిందివారు పాసయినారు : 4 6 9 12 14 16 18 23.

డిస్సర్టేషన్‌లో మాత్రం : 1 2 3 5 7 8 10.

యం.డి. పీడియాట్రిక్సు

ప్యాసయినవారు : 28 29 32 37.
పరీక్ష పూర్తి చేసినవారు : 34 36 38.
పార్టు I మాత్రం : 26 30 31.
27 డిస్సర్టేషన్‌లో మాత్రం ప్యాసయినవారు:

యం.డి. ఆబ్‌స్ట్రెట్రిక్సుకైనకాలజీ

ప్యాసయినవారు : 50 51 54.
డిస్సర్టేషన్‌లో మాత్రం 40 టు 48

యం.డి. ఫార్మకాలజీ

62 పరీక్ష ప్యాసయినారు.

యం.డి. పథాలజీ

63 64 పరీక్ష ప్యాసయినారు.

యం.ఎస్-జనరల్ సర్జరీ

ప్యాసయినవారు : 1 4 10 15 17.
డిస్సర్టేషన్‌లో మాత్రం : 2 3 5 టు 9

యం.ఎస్ - ఆప్తాల్మాలజీ (కొత్త నిబంధనలు)

30 పరీక్ష పూర్తి చేశారు.
28 పార్టు II లో మాత్రం.
29 పార్టు I లో మాత్రం.
33 పార్టు I లో మాత్రం.
25 26 27 డిస్సర్టేషన్‌లో మాత్రం ప్యాసయినారు.

యం.ఎస్ - ఆప్తాల్మాలజీ (పాత నిబంధనలు)

31 32 పరీక్ష ప్యాసయినారు.

యం.ఎస్.సి - అనాటమీ

ప్యాసు : 1 2 3.

యం.ఎస్.సి - ఫిజియాలజీ

4 థీసిస్‌లో మాత్రం ప్యాసయినారు.

యం.ఎస్.సి బయోకెమిస్ట్రీ

5 పరీక్ష ప్యాసయినారు.

డి. జి. ఒ

ప్యాసయినవారి నంబర్లు : 3 4 6 9.

డి. సి. హెచ్.

ప్యాసయినవారు : 2 3 5 6 7 9 10.

డి. యల్. ఒ.

ప్యాసయినవారు : 3 4 5.

డి. ఎ.

ప్యాసయినవారి నంబర్లు : 1 2 3.

డి. సి. సి.

1 2 3 ప్యాసయినారు.

"రాజమండ్రి తపాలా భవనం స్థితి ఆ శాఖకే సిగ్గుచేటు"

తూర్పుగోదావరి మండల తంతి తపాలా సిబ్బంది సమావేశంలో విమర్శలు

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, డిసెంబరు 15: భారత తంతి తపాలాశాఖ ఏనివారి జాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎస్. ఆర్. ఆంజనేయులు, నిన్న సాయంత్రం కలకత్తా మెయిలులో విశాఖపట్టణంనుండి ఇక్కడకు వచ్చారు. ఆంధ్ర సర్కిలు తపాలాఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ సి.హెచ్. వి. సుబ్రహ్మణ్యం ప్రభృతులు వారికి స్వాగతం పలికారు.

విశ్రమించిన తరువాత సాయంత్రం లూథర్పు గోదావరి మండలంలోని తంతి తపాలాశాఖ సనివారి వేర్వేరు విభాగాల ప్రతినిధుల సమావేశం (సుమారు 200 మంది హాజరయారు), రాజమండ్రి పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ నిడదవర్తి వెంకట నరసింహం అధ్యక్షతనే జరిగింది. శ్రీ టి. వి. వి. సత్యనారాయణమూర్తి (తపాలా విభాగం) ఆంగ్లంలోనూ-శ్రీ జి. వి. ఎల్. ఎన్. ఆచార్య (ఆర్. ఎం. ఎస్.) తెలుగులోనూ స్వాగతప్రసంగాలు పలికి, శ్రీ ఆంజనేయులు దంపతుల నాహ్వానించారు.

రాజమండ్రిలో తంతి తపాలా శాఖ ప్రధాన కార్యాలయాలు మూడు చోట్ల వేరుగావున్న భవనములకు నెలకు రు. 1045 లు అద్దెలు చెల్లిస్తున్నాయి, పాత ఆసౌకర్యాలతో వ్యవహరించవలసి వస్తున్నదనీ, వీటన్నిటినీ ఒకే చోట కేంద్రీకరించి ఉద్యోగులకూ, ప్రజలకూ సౌకర్యంగా ఉండేటట్లు స్వంత భవనం నిర్మించటం అవసరమని స్వాగత పత్రంలో నివేదించారు. టెలిఫోన్లు ఇప్పుడు 500 ఉన్నవనీ, ఇంకా 200 దరఖాస్తులు విల్ల ఉన్నాయనీ, 1800 ఫోన్లు నిర్వహించగల శక్తి ఈ కేంద్రానికున్నా విస్తరణ జరగటం లేదని చెప్పారు.

సర్వశ్రీ ఎ. వెంకట్రావు (ఆర్. ఎం. ఎస్.), ఎస్. రంగారావు (తంతి), టి. వి. రెడ్డియారాలు (టెలిఫోన్), పి. ఎస్. ఎస్. రాజు (కొవ్వూరు), కె. వి. ఎల్. నరసింహమూర్తి (అమలాపురం), దైనందిన వ్యవహారంలో తమకు కలుగుతూవున్న ఇబ్బందులు, పారములు కొరత, సౌకర్యాలలోపం, ప్రమోషన్లు అవసరపరిస్థితిపేరుతో అవుచేయుటకాన్ని పదవులలో అసలే లేకుండా చేయుట, నిత్యావసరవస్తువుల ధరలు ఆకాశాన్నంటుతూ ఉన్న వైనం, జీతాలు పెంచలేకపోతే ప్రభుత్వం ఈ ధరలు తగ్గేందుకైనా గట్టి సత్వర చర్య తీసుకోవలసిన అగత్యం వివరించారు.

ఆంధ్ర సర్కిలు తపాలా ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, రాజమండ్రి పోస్టాఫీసు భవనానికి 40 ఏళ్ళుగా నెలకు రు. 300 అద్దె మాత్రమే ఇస్తున్నారనీ, అద్దె పెంచితే మరమ్మతులు ఆ ఇంటి యజమానులు చేయించవచ్చునని, పి. ఎం. జి. స్వయంగా వర్షం రోజున భవనం పరిస్థితి చూచారనీ, కాని ఎట్టి సత్వర చర్య జరగలేదనీ, స్వంత భవనం నిర్మాణానికి సమాఖ్య గట్టిగా కృషి చేయాలనీ, అందుతోబాటు ఉద్యోగుల నివాసాల నిర్మాణంకూడ జరిగిందవాలనీ, పోస్టాఫీసులలో ఫారముల కొంత తీవ్రంగా ఉంటున్నదనీ, తెలుగులో మనియార్డరు ఫారాల సరఫరా అవసరమనీ, నిబంధనల ప్రస్తుతవ్యవస్థ కనుకూలంగా మార్చుట కావాలన్నారు.

శ్రీ ఆంజనేయులు తమ ప్రసంగంలో తంతి తపాలాశాఖ కార్యాలయాలకు స్వంత భవనాలూ, సిబ్బందికి నివాస గృహాలూ, ఫారముల కొరత, పరిపాలనా వ్యవస్థలో ఆచరణలో కలుగుతూవున్న అవస్థలూ, డిపార్టుమెంటు నిబంధనల బూజుపట్టిన పాతకాలపు స్వరూపం మార్పూ, ఇటువంటి ముఖ్య సమస్యలు ఎన్నో-జాతీయసమాఖ్య చాల తీవ్రంగా పరిశీలిస్తోందనీ, ప్రభుత్వంతో సమాలోచనలు చేస్తున్నదనీ తెల్పారు. ఏశాఖపట్నంలో-తుదకు కలకత్తా నగరంలో (ఒక్క పోర్టు ప్రాంత ఆఫీసు మినహా) కార్యాలయాల అసౌకర్య స్థితి తమ పర్యటనలో తాము చూచామన్నారు. వీటి అన్నిటికీ మూలలోపం-సమగ్రమైన, పటిష్ఠమైన, దూరాలోచనతో కూడిన భవన నిర్మాణ పథకం లేకపోవటమేనని అన్నారు. "రాజమండ్రి పోస్టాఫీసు భవనం దుస్థితి పోస్టల్ డిపార్టుమెంటుకే సిగ్గుచేటు" అని వక్కాణించగా సభలో హర్షధ్వనులు చెలరేగాయి.

1963-64 సంవత్సరమునకు అంచనాల ప్రకారం తంతి తపాలాశాఖకు రు. 16 కోట్లు మిగులు ఉంటుందని తేల్చారనీ, గత సంవత్సరం లో 10 కోట్లు అని అంచనాలో ఉంటే 18 కోట్లు మిగిలిందనీ, అందుచేత ఆ దామాసాను ఇది రు. 25 కోట్లు నికరంగా మిగలవచ్చునీ తెల్పుతూ ఎంత మిగులుంటే దేని ప్రయోజనం? రైల్వేశాఖతో పోలిస్తే వారి మిగుళ్ళలో ఆ శాఖ సిబ్బందికి వైద్య-సదుపాయ ప్రయాణ సౌకర్యాలు వారు కల్గించగలుగుతూ ఉంటే-ఇలు వంటి వార్షిక మిగులు (రు. మొత్తం 56 కోట్లున్నా, స్వంత భవనాలు లేక సిబ్బంది పడే పాట్లు తంతి తపాలా శాఖ పోరుకోలేదని విచారం తెల్పారు.

మంత్రివర్గంలో ప్రత్యేక ఒక మంత్రితో తంతి తపాలా శాఖ ఏర్పాటైనదని ఏ మంత్రి వంతు వచ్చి ఆయినా ఈ శాఖ అభివృద్ధి, సిబ్బంది సంక్షేమం గురించిన శ్రద్ధ, లక్ష్యే కూడాలేకుండా ఉన్నారు. దీనితోబాటు మంత్రి మిగిలిన శాఖ ఈ మంత్రికి తలనొప్పి తంతి, తపాలా శాఖ అనుబంధశాఖగా రూపు చెందుతున్న ఉన్నారు.

అధికారులు పెద్ద హోదాలలో ఉన్నారు ఈ శాఖకు ఏనాడో 50-60 ఏళ్ళక్రితం అనుసరణీయంగా రచితమైనవి, రూపొందించిన నిబంధనలు పట్టుకొని, అదరాబాదరాగా అడ్డర్లు వేస్తూ ఉంటే-అని ఆచరణలో అసమంజసంగా ఉంటూ జన రంజకం అస్తవ్యస్తత కల్గిస్తున్న వన్నారు. కార్యాల్లు తిరిగి అచ్చు వేసేటప్పుడైనా సవరణలు అందులో మార్చి అచ్చువేయక పోవటం ఉదాహరించారు. పనిలో చేరిన ప్రతి సిబ్బంది విరమించేరోగా రెండు ప్రమోషన్లయినా పొందే అవకాశం కల్గించాలి అని సమాఖ్య కోరిందనీ, మిగతా శాఖలలో వాల్ల ప్రమోషన్ల కవకాశం గలదనీ, అయినా ఇంకా ఈ చిన్న కోరిక తంతి తపాలా బోర్డు ఆర్థిక, దేశీయ మంత్రిత్వ శాఖల తలపట్టు స్థితిలోనే ఉన్నదనీ, నం. 1కి రెండుసార్లు పరీక్షలు జరిపి డిపార్టుమెంటు సిబ్బందికి, ఉపకారం చేయాలనుకోవటం ప్రయోజనకరంగాదనీ, ఖాళీ లున్నవి త్వర త్వరగా భర్తీ చేయటం, చురుకుగా పెద్ద ఉద్యోగులు పని చేయటం-మానవత్వం, దయాదక్షణంతో వారు ఉత్తర్వులు వేసేటప్పుడు యోచించే తత్వం అవసర మన్నారు. ఇక్కడ తెల్పబడ్డ సమస్యల సాధనకు జాతీయ సమాఖ్య అడ్డర్లో కృషి చేస్తుం దన్నారు.

Bhupendrakumar & Co.
for
khosla electrical accessories
&
Kotakite CABLES

1963-64
మదరాసు రేసులు
(S.I.T.C. రేసింగ్

పెద్ద ఉద్యోగుల పదవీవిరమణ పరీక్షల మార్కుల తగ్గింపు

మంత్రి శ్రీ నందా ప్రకటన: ఉద్యోగ నియామక పద్ధతి సవరించే యోచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 18: జ. ఎ. ఎస్. ఇతర అఖిలభారత ఉద్యోగ పరీక్షలకు సంబంధించి శిక్షణానికి ఇచ్చే మార్కులు పరిశీలించి మార్కులను తగ్గించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించుకున్నదని జ. ఎ. ఎస్ కు 400 నుండి 300 కు, జ. పి. ఎస్ కు 300నుండి 200 కు, కేంద్ర ప్రభుత్వోద్యోగాలకు ప్రథమ శ్రేణి, ద్వితీయశ్రేణికు 300 నుండి 200 కు మార్కులను తగ్గించారు.

జ. ఎస్. ఎస్. విషయంలో మార్కులను తగ్గించాలన్న అనే విషయం ఇంకా పరిశీలనలోఉన్నది.

లోక్‌సభలో శ్రీ యూసఫ్ సిరాజ్, మరో యిద్దరు సభ్యులు లేవనెత్తిన ప్రశ్నకు న మా దానంగా జోయాంలమంత్రి శ్రీ గుల్జారీ లాల్ నందా ఈ విషయాలను వెల్లడిచేశారు.

మార్కులను తగ్గించే విషయం పై ప్రభుత్వం లోగా పరిశీలన చేసిందని, కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కూడా సంప్రదింపులు జరిపిందని శ్రీ నందా తెల్పారు.

కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచించినట్లుగా ప్రస్తుత అఖిలభారత ఉద్యోగ నియామక పరీక్షా విధానాన్ని సవరించవలసి వున్నది, దేనికి పరిశీలించవలసి ఒకసూచనను చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రక్షణ శాఖ సహాయమంత్రి శ్రీ ఎల్. ఎం. హజార్నవీస్ లోక్‌సభకు తెలియచేశారు.

నదిలోకి కారుదొర్లి ప్రమాదం

క్విటో (ఈక్వెడార్), డిసెంబరు 18: కొండచరియగా ప్రయాణించేటప్పుడు ఒకబస్సు క్రిస్టియన్ ప్రయాణికులతో ఇక్కడికి సమీపంలోవున్న ఒక నదిలోకి దొర్లిన కారణంచే 21 మంది మరణించారు. 73 మంది క్షతగాత్రులైనారు. ఇంకో అర్గురు నీళ్లలో పోయింది. అంతేపట్టడంలేదు.

ప్రయాణికులలో చాలామంది బడిపిల్లల బడినుంచి ఇళ్లకు వెడుతున్నారు.



ఆఫ్ఘన్ పార్లమెంటు అధ్యక్షుడు డాక్టర్ అబ్దుల్ జహిర్ నాయకత్వాన వచ్చిన ఆఫ్ఘన్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఈ నెల 16 న ఢిల్లీలో ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకున్నారు.

ప్రజాస్వామ్యం పటిష్టం కావడానికి కేశాసనాలు

గవర్నరు అభిభాషణ: జిల్లా పరిషత్తు స్వాగతం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

మచిలీపట్నం, డిసెంబర్ 17: "మనం ఎంచిన ప్రజాస్వామిక వ్యవస్థ కేవలం ప్రభుత్వానికే పరిమితమై లేదు. జీవనవిధానం కూడా అదే. దానివల్లనే వ్యక్తి పరిపూర్ణ వికాసానికి, పరిపాలనా వ్యవహారాలలో పాల్గొనేందుకు, దోహదం కలుగుతున్నది" అని గవర్నరు శ్రీ చంద్రారెడ్డి నేటిసాయింత్రం జిల్లాపరిషత్తువారి స్వాగతానికి సమాధానమిస్తూ సూచించారు.

పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎం. అంకినీడు స్వాగతవచనం పలికారు. సభ్యులను పరిచయం చేశారు. ప్రజారోగ్య, ఎక్సయిజు, శాఖల మంత్రులను సభకు పరిచయంగా వించారు. శ్రీ చంద్రారెడ్డి సమాధానమిస్తూ ఇలా అన్నారు:

"మనం వివిధ అంశాలపై రూపొందించే శాసనాలు ప్రజాస్వామ్య వికేంద్రీకరణ, ప్రజాస్వామిక సోషలిజం, పాలనకు దోహదమిచ్చే. పంచాయతీ రాజ్య సంస్థలు ప్రజాస్వామ్య ఆశయాలను బాగా అమలు చేస్తున్నవి. ఉన్నతస్థాయి ప్రభుత్వ కార్య కలాపాలలో పాల్గొనేందుకు ఇవి శిక్షణనిస్తాయి. ఇటీవల ఆమోదింపబడిన పంచాయతీల బిల్లు ప్రజాస్వామ్యం బాగా పాతుకుపోవడానికి తోడ్పడగలదు. గ్రామ ప్రాంతాల పునర్నిర్మాణంకూడా సాధ్యమవుతుంది."

"జిల్లా పరిషత్తు చాలా ఉత్సాహంతో సేవాశక్తితో పనిచేస్తున్నది. అన్ని రంగాలలో కార్య కలాపాలను సమన్వయ పరుస్తున్నది."

శ్రీ అంకినీడు తమ నివేదికలో ఇప్పటివరకు 96 వేల మంది పురుషులు 1300 మంది స్త్రీలు గ్రామరక్షక దళ సభ్యులుగా చేరారని, పదమంది పురుషులు 9500 మంది స్త్రీలు క్షణ కార్మికదళాలలో చేరారని తెలిపారు.

న్యాయవాదులకు సలహా

పట్టణ న్యాయవాదిసంఘం వారి సమ్మానానికి సమాధానమిస్తూ శ్రీ చంద్రా రెడ్డి న్యాయవాదులు న్యాయశాఖ మంత్రులవంటి వారని వర్ణించారు. న్యాయాధీశులు, న్యాయమూర్తులు. కూడా ఒకే న్యాయ వ్యవస్థలో భాగస్వాములని పార్లమెంటరీ వ్యవస్థ విజయానికి అవసరమయిన శాసన అధికారులను కాపాడేవారని పేర్కొన్నారు న్యాయవాదులు కొంత సమయాన్ని దేశ సేవకై వినియోగించాలని కోరారు. కీ. శే శ్రీరమణయ్య నాయుడుకు జోహారు అర్పించారు.

జిల్లా ప్రధాన ఆస్పత్రి ప్రసూతి వార్డులో ఆపరేషన్ థియేటరుకు గవర్నర్ శంకుస్థాపన గావించారు. డి. ఎం. ఒ. శ్రీ హెచ్. ఎం. రావు స్వాగతమిచ్చారు.

స్వాతంత్ర్య రక్షణ: హోంగార్డులకు ఉద్బోధ

విజయవాడలో పెరేడ్ గ్రౌండ్సువద్ద హోం గార్డులను గవర్నరు తనిఖీచేశారు వారి వందనం స్వీకరించారు. సుమారు 400 మంది పురుషులు 30 మంది స్త్రీలు ఈ దళంలో వున్నారు. డి. ఎస్. పి. శ్రీ నర్సర్ హుస్సేన్ స్వాగతమిచ్చారు.

శ్రీ చంద్రారెడ్డి ప్రసంగిస్తూ మన ధైర్యసాహసాలను పరీక్షించే సమయం వచ్చిందని, దురాక్రమణను ఎదుర్కోవడంలో, స్వాతంత్ర్య రక్షణలో హోం గార్డులు తమ ధర్మాన్ని నెరవేర్చాలని అందుకు తగు శిక్షణ పొందాలని కోరారు. క్రమశిక్షణ ఆవశ్యకత వివరించారు.

పరిశీలకుల తీర్పుపై భుట్టో వ్యాఖ్యలు

భారత్ ఖండన

న్యూఢిల్లీ, డిసెంబరు 17: కాశ్మీర్‌లోని సమితి సైనిక పరిశీలకులకు తీర్పు చెప్పే అధికారం లేదంటూ పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జుల్. ఎ. భుట్టో చేసిన వాదాన్ని భారత విదేశీ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు వేదు ఖండించారు.

పాకిస్తాన్ ఆలోచించిట్టుగా చాక్‌నాట్ గ్రామ సమీపాన భారతదేశం సైనికశిబిరాలను కేంద్రీకరించలేదనీ, పైపెచ్చు చాక్‌నాట్‌కు ఎదురుగా యుద్ధ విరమణరేఖకు ఆవల తన భూభాగంలో పాకిస్తాన్ యుద్ధవిరమణ ఒప్పందాన్ని అతిక్రమించి సైనికశిబిరాలను కేంద్రీకరించిందనీ సమితి పరిశీలకులు ఇచ్చిన తీర్పును ప్రస్తావించి శ్రీ భుట్టో ఈ వాదం చేశారు.

అది తప్పకుండా తీర్చేసినీ, అట్లా తీర్పు చెప్పటం సమితి పరిశీలకుల కర్తవ్యాలను గూర్చి భారత, పాకిస్తాన్ దేశాలు ఆమోదించిన యుద్ధవిరమణ నియమబంధనలకు అనుగుణమేనని విదేశీ వ్యవహారాలశాఖ ప్రతినిధి తెలియచేశాడు

గతంలోకూడా ఇలాంటి తీర్పులు ఇవ్వటం జరిగిందనికూడా ఆయన అన్నారు

గుడివాడ పురపాలక సంఘం అభివృద్ధి కృషి

గవర్నరు శ్రీ చంద్రారెడ్డి ప్రశంస

గుడివాడ, డిసెంబరు 18: గవర్నరు శ్రీ సి. చంద్రారెడ్డిగారు నేటిఉదయం గుడివాడ పురపాలకసంఘంవారి పౌరసన్మానానికి సమాధానంచెబుతూ పెక్కు ప్రజా సేవారంగాలలో పురపాలకసంఘం సాధించిన అభివృద్ధికి అభినందించారు.

పట్టణంలో ఆరోగ్యాభివృద్ధికి, పంపునీళ్ల సప్లయి, వైద్య సౌకర్యాలు, ప్రాథమికశాఖ వృద్ధి అనేవి పురపాలకసంఘం ప్రధాన లక్ష్యాలని, ఆ విషయాలలో ఈ పురపాలకసంఘం శ్రద్ధగా కృషిచేస్తున్నందుకు తన హర్షాన్ని వ్యక్తంచేశారు. అదేయాభివృద్ధికిగాను దురాణాలు నిర్మించడానికి చేసిన నిర్ణయం ఉత్తమమైనదని పురపాలకసంఘం అధ్యక్షులను, సభ్యులను అభినందించారు. పెక్కు భవన నిర్మాణ కార్య కలాపాలను కూడా ప్రారంభించడాన్ని ప్రశంసించారు. సన్మానపత్రంలో ఏలాంటి విజ్ఞప్తి లేకపోవడం లేదని మనార్హమనికూడా చెప్పారు.

గవర్నరు శ్రీ చంద్రారెడ్డి నేటి ఉదయం ఇక్కడికి రాగానే పురపాలక బాలికా ఉన్నత పాఠశాల ఎ. సి. సి. వారు గౌరవ వందనం చేశారు. పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీ కోగంటి రాజబాబయ్య స్వాగతంచెప్పి గవర్నరుకు కౌన్సిలర్లను పరిచయం చేశారు. తర్వాత శ్రీ వెంకటేశ్వర పురపాలక హైస్కూలుకు 50 వేల ఖర్చుతో వేసిన వెంకటేశ్వర రెడ్డి విగ్రహం ప్రారంభోత్సవం చేశారు. తర్వాత పౌరసన్మానపత్రం సమర్పించారు.

బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జి. గౌరీపతిరావు గవర్నరుకు పుష్పమాలవేసి, బార్ ఆసోసియేషన్ తరఫున స్వాగతం చెప్పారు. గవర్నరు కు బార్ ఆసోసియేషన్ వారికి అభివందనాలు తెలుపుతూ బార్ ఆసోసియేషన్‌లు అంటే తనకెంతో ఇష్టమని, తీరిక చిక్కినప్పుడు వాటిని సందర్శిస్తూ వుంటామన్నారు.

కౌన్సిలర్లు శ్రీ సి. రత్నాంబ, వి. కమలమ్మగార్లు, మహిళాసంఘం అధ్యక్షురాలు శ్రీ ఇ. బావమ్మగార్లు శ్రీమతి చంద్రారెడ్డికి పుష్పమాలలు సమర్పించారు.

మునిసిపల్ కమిషనర్ శ్రీ సి. వి. శంకరరావు అభివందనాలు చెప్పారు.

మోటూరులో

మోటూరు గ్రామంలో పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ మంటా కృష్ణమూర్తి గవర్నరుకు పుష్పమాల సమర్పించి స్వాగతం చెప్పారు. పంపునీళ్ల సప్లయి పథకానికి గవర్నరు ప్రారంభోత్సవం చేసిన తర్వాత, గవర్నరుకు సమితి కార్యాలయ భవనాన్ని, సమితి కార్యకలాపాలను, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన [illegible]

[illegible] 1963

[illegible] పెద్దమద్దూరి, ఉద్దండ గ్రామంవద్ద స్థానిక పెద్దలు, మహిళాసంఘాలవారు పుష్పమాలలు సమర్పించారు. (స్వ. వి.)

రిజిస్టర్డు చిత్రకూటు కొండమూలికా

30-12-63 పూర్ణిమరోజు పాల పాయసం (క్షీరంలో) తీసికుంటేఉబ్బసం, లొమ్ము వడిశం, దగ్గు, పూపిరాడకపోవటం మొదలైన వని నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Nagababa, Ayurvedashram, P.O. Chitrakot U.P.

కుటుంబ చిత్రాలు

ఆ చివరి రెండు చిత్రాల్లోనూ కూడా మీరు వుండాలని ఆశిస్తారు కదా! మీరు లేకపోతే ఆ రెండు చిత్రాలు తుంచిన పువ్వులా వాడిపోవలసిందేనా?

లేదు - మీరు అలా కోరరని మాకు తెలుసు. కాని రేపు ఏం జరుగుతుందో ఎవ్వరూ చెప్పలేరు.

ఆరు చిత్రాల్లోను మీరు వుండాలనుకున్నప్పుడు ఒకవేళ మీరు లేకపోయినా ఆ చిత్రాలను తీయడానికి సాధ్యపడేలా మీరు చేయాలి. అదే దూరదృష్టిగం వివేకుల లక్షణం.

అవసరమొస్తే బాధ్యతలను తీసుకోడానికి జీవిత బీమాను సదా దగ్గరగావుంచుకోండి. కొడుకు చదువు కావచ్చు, కూతురు పెళ్లి కావచ్చు, మరేదైనా కావచ్చు అదృష్టమంటూ వూరుకోవద్దు. మొదట జీవిత బీమాను తీసుకునే బాధ్యతను మీరు నిర్వహిస్తే మీ యితర బాధ్యతలను జీవిత బీమా తీసుకుంటుంది.

మీ నెలసరి ఖర్చులో జీవిత బీమా ప్రీమియములకే మొదటి స్థానమివ్వండి.

మీరు ఆరోగ్యంగావుండి సంపాదిస్తూ వున్నప్పుడే—నేడే బీమా చేయండి.

EP-LIC-52-35

జీవిత భీమాకు ప్రతిగా మరొకటి లేదు

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad: 42703.

రాయలసీమ గ్రామోద్యోగులు

రాజీనామాల ఉద్యమం ఉపసంహరణ

హైదరాబాదు, డిసెంబర్ 16: రాయలసీమ గ్రామోద్యోగుల సంఘంవారు తమ రాజీనామా ఉద్యమాన్ని ఉపసంహరించుకున్నారు. రెవెన్యూ మంత్రి పీఠపు నందుకొని నీరీ నిర్ణయానికి వచ్చారు. కార్యవర్గ ప్రతినిధులు కూడా వీరిని కలుసుకున్న తర్వాత ఈ నిర్ణయానికి వచ్చారు.

అయితే ఈ సందర్భంలో పింఛను సూచనలకు ప్రభుత్వం ఆమోదించినందున ఉద్యమ విరమణకు తాము నిశ్చయించినట్లు ఈ సంఘ కార్యదర్శి ప్రకటించారు:—

(1) గ్రామోద్యోగుల భవిష్యత్తును, మంత్రి మండలి సమావేశములో చర్చించి, త్వరలో నిర్ణయించుట (2) రెవెన్యూ పనూళ్లలో మంచికొడితనము గణించినారన్న నెపముగ, పుద్యోగములనుండి తొలగింపబడినవారిని, సస్పెండు చేయబడినవారిని, పుద్యోగములోచేరుటకు అనుమతించుటకు, (3) రెవెన్యూ పనూళ్లను అపహరించిన అనుమానమునపై పుద్యోగమును డి తొలగింపబడినవారిని, పనిలో ప్రవేశింపచేయుట, (4) 1950 సంవత్సరము నుండి రిటైర్డు కాబడిన మెసర్ మిస్సల్ దార్లను పుద్యోగములో ప్రవేశపెట్టుటను గూర్చి అడ్వాటు జనరల్ సంప్రదించి చర్య తీసుకొనుట, (5) పుద్యోగములో ఏర్పడు ఖాళీలకు, చెప్పు పెట్టుకొని పరాయివారిని పుద్యోగములో చేర్చియుండుటను నిషేధించుట (6) గ్రామోద్యోగుల వయస్సు కావించిన ప్రతి పుద్యోగమును అమలుపరుచుటలో కలెక్టర్లకు తీవ్రమైన ఆదేశము యిచ్చుట, (7) సస్పెండు పొక్కు అన్నమైన తరువాత, పుద్యోగములనుండి తొలగించబడినవారికి సర్వీసునుబట్టి భృతి నొసగుటనుగూర్చి ప్రభుత్వము ఆలోచించుట, (8) టియూపి ఆఫీసర్లకు, సర్కారుకు తీసుకొనబడని జాగీరు గ్రామముల గ్రామోద్యోగులకు, రైత్వారి గ్రామముల కరణములకు స్కేళ్లను అనుమతించుట, (9) [illegible]

ముచ్చటైన ఉంగరాల జుత్తు రహస్యం

కాస్టరాల్

మంచి సువాసనగల ఆముదం

ది కలకత్తా కెమికల్ కం. లి. కలకత్తా-29.

CASF-ITL-63